VISALAANDHRA, VIJAYAWADA Phone 376 ఉదయం * Regd No. H. 203

విశాలాంధ్ర

7023/2

సంపుటి 16, సంచిక 87] విజయవాడ 20—6—1966 సోమవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

సైగాన్ ముఠాతో బౌద్ధుల ఒప్పందం

సైగాన్, జూన్ 17

సైగాన్ ప్రభుత్వంపై ప్రతిఘటనోద్యమాన్ని విరమించుకొనేందుకు బౌద్ధ నాయకులూ, సైగాన్ అధికార్లతో ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం నేటి ఉదయం నుండి బౌద్ధ సంస్థలో తుపాకులుపట్టివున్న బౌద్ధులు ఒక రొకరుగా బయటకి వచ్చి ఇండ్లకు పోయారు. గత శుక్రవారం నుండి నిరాహార దీక్ష కొనసాగిస్తున్న 5 గురు బౌద్ధ నాయకులు నిరాహారదీక్ష విరమిస్తారు.

వియత్నామ్‌పట్ల తన బాధ్యతను విస్మరిస్తున్న భారత ప్రభుత్వం

ప్రపంచంలో గౌరవాన్ని కోల్పోతున్నదని బొంబాయి సభలో శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

వియత్నామ్ చిచ్చును రగిల్చి, పెంచింది అమెరికా ప్రభుత్వమేనని స్పష్టీకరణ

బొంబాయి, జూన్ 19

వియత్నాంలో అమెరికా ఉనికిని అంతర్జాతీయ న్యాయశాస్త్రరీత్యాగానీ, నైతికదృష్టితోగాని సమర్థించ వీల్లేదు. కమ్యూనిజాన్ని ప్రతిఘటించటం అనేది పట్టి బూచకం.

భారతదేశం వియత్నాం సమస్యను పరిష్కరించేటందుకు కృషి చేయాలి. సాహసవంతంగా వ్యవహరించలేక మన దేశం గత కొద్ది సంవత్సరాల్లో యిటు చిన్న రాజ్యాల గౌరవాన్నిగానీ, అటు పెద్ద రాజ్యాల గౌరవాన్నిగాని భారతదేశం పొందజాలక పోయింది అని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న యిక్కడ ఒక సభలో చెప్పారు.

వియత్నాంలో అమెరికా ఉనికి అంతర్జాతీయ న్యాయశాస్త్రానికీ, నైతిక సూత్రాలకు కూడా విరుద్ధమే. కమ్యూనిజాన్ని నిరోధించడానికే తాము అక్కడ వున్నామని వాళ్లు అనడం వట్టి బూచకం అని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఉత్తర బొంబాయిలో జరిగిన ఒక బహిరంగసభలో చెప్పారు. వియత్నాంలో ఘర్షణకూ, ఆచేతన విభక్తమై వుండటానికీ, అక్కడ అమెరికావారు తిష్ట వేసుకొని వుంటూ ఒత్తిడి ప్రయోగిస్తూ వుండటమే కారణం. ఈ వ్యవహారంలో భారతదేశం, మిగతా ఆసియా దేశాలు నిర్దేశాత్మకమైన పాత్ర వహించవలసి వుంది.

కొరియా యుద్ధంలోనైతేం ఆసియా భారత్ వంటి దేశాలకోర్కెం అగ్రరాజ్యాలకు అంతగా నచ్చలేదు. అయినా భారత దేశం తన కర్తవ్యాన్ని నిర్వహించి, కొరియా యుద్ధాన్ని అంతంచేసింది అని శ్రీ మీనన్ చెప్పారు.

దూరదృష్టి లేనివారు మాత్రమే వియత్నాం యుద్ధంలో మన కేలాంటి ప్రమేయం లేదని అనుకోగల్గుతారు. వర్తమాన ప్రపంచంలో ఏ స్థానిక యుద్ధమయినా సరే ప్రపంచ వ్యాప్తమయ్యే ప్రమాదం లేకపోలేదు అని ఆయన హెచ్చరించారు.

భారత్‌కు అప్రతిష్ట

మన దేశం గత కొంచెం సంవత్సరాలుగా చిన్నదేశాల గౌరవాన్ని పోగొట్టుకుంటున్నది. పెద్దదేశాలు మనల్ని గౌరవించడమూ లేదు. మనం గతంలోలాగా సాహసంతో వ్యవహరించ లేకపోవడమే యిందుకు కారణం అని ఆయన చెప్పారు.

వియత్నాంలో కమ్యూనిజాన్ని నిరోధించడానికోసమే పుట్టుకొచ్చామనే అమెరికా వారి వాదనలో పస లేదు. అదే నిజమైతేగాను పోలెండ్ యుగోస్లావియా లాంటి అనేక కమ్యూనిస్టుదేశాలకు సహాయం చేస్తున్నదుగదా అని ఆయన ప్రశ్నించారు. యుద్ధనిధి దేనికంటే అమెరికా ఆసియాలో అట్టర ప్రమేయాలు పున్నవి. అందుకనే వాళ్ళకు ఉత్తరదక్షిణవియత్నాంల ఐక్యత యిష్టం లేదు అని శ్రీ మీనన్ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు సమస్యను ప్రస్తావించి, అది మంచిదా చెడ్డదా అనే మీమాంస చేయవలసిన దశదాటి పోయింది అని ఆయన చెప్పారు.

విదేశసాయమూ, అప్పులవాళ్ళ వత్తిడీ ఫలితంగానే అది జరిగింది. అని ఆయన చెప్పారు.

అమెరికా ఫ్రాంచేజన్ సమస్యను ప్రస్తావించి, ప్రజాభిప్రాయం తెచ్చిన వత్తిడి ఫలితంగా, అందులోని నరకులు చాలా మారిపోయాయని ఆయనచెప్పారు. ఇంకా మార్పు జరుగుతున్నవి. కాలక్రమేణా ఆ పథకం అసలుకే కాలగర్భంలో కలిసిపోవచ్చు అని ఆయన చెప్పారు.

విద్యకోసం యితరుల సాయంతీసుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. మన విద్యలు విదేశాలపట్ల కృతజ్ఞతా భారంతో కృంగిపోయేలాంటి వాతావరణంలో పెరగడం ప్రమాదకరం అని ఆయన చెప్పారు. అమెరికా యిచ్చేవన్నీ మూసివర్మిత్రీగాంట్స్ కమిషన్‌ద్వారానో మరో సంస్థ ద్వారానో వస్తే అభ్యంతరం ఏమీలేదు అని ఆయన చెప్పారు.

ఢిల్లీలో ధరల పెరుగుదల

రూపాయి విలువ తగ్గింపు ఫలితం

న్యూఢిల్లీ, జూన్ 19

రూపాయి విలువ తగ్గింపు ఫలితంగా ఢిల్లీలో నిత్యజీవితావసర వస్తువుల ధరలు గత బుధవారం నాటికి 10 శాతం మొదలు 25 శాతంవరకు పెరిగినవని హార్కెట్టు ధరవరల పరిశీలనలో తేలింది

ధరలు యింకా పెరగే దోరణిలోనే వున్నవిగాని, స్థిరపడే సూచనలు కానరావటంలేదు.

కూరగాయల ధరలు 20 శాతంవరకు పెరిగాయి. పప్పుల ధరలు 5 శాతం పెరిగాయి. గోధుమ ధరలు ప్రభుత్వమే పెంచింది.

బ్లేడ్లు, హెయిర్‌ఆయిల్స్, ఫేస్ పౌడర్లు, శిశుఆహారం మున్నగువాటి ధరలు 25 శాతం పెరిగాయి. ఢిల్లీలో సామాన్య ప్రజలు వాడే బ్లేడుల ప్యాకెట్ రూపాయి విలువ తగ్గింపుకు పూర్వం 0.75 పైసలకు అమ్మేవారు. ఇప్పుడదే ప్యాకెట్ రూపాయి పెట్టినా దొరకడం కష్టంగా వుంది.

బ్రెర్లిన్, లేయాన్ పత్రాలు ధరలు మీటరుకు రు. 5 నుండి మొదలు రు. 7 వరకు పెరిగాయి. ఎలెక్ట్రిక్ బల్బులు, తదితర విద్యుచ్ఛక్తి సరకుల ధరలుకూడా అ విధంగానే పెరిగాయి.

వినాశానికి త్రోవతీసే రూపాయి విలువ తగ్గింపు

కేంద్ర ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకు మాజీగవర్నర్ శ్రీ అయ్యంగార్ హెచ్చరిక

బెంగుళూరు, జూన్ 19

రూపాయి విలువకన్నా తగ్గింపువల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించలేని పక్షంలో రూపాయి విలువ ఇంకా తగ్గి దేశ వినాశానికి త్రోవతీయగలదని రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ శ్రీ హెచ్ వి ఆర్. అయ్యంగార్, భారత పారిశ్రామిక వాణిజ్యమండలుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రామన్‌భాయ్, బి అమిన్ నేడిక్కడ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మైసూరు వాణిజ్యమండలి రజతోత్సవ సభలో వారు ప్రసంగిస్తూ ఈ హెచ్చరిక చేశారు. ఈ సభకు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే అధ్యక్షత వహించారు.

రూపాయి విలువ తగ్గింపును దారితీసిన కారణాలను, చైనా దురాక్రమణను పూర్వం తదనంతరం దేశంలో నెలకొన్న పరిస్థితులను శ్రీ అయ్యంగార్ తన ప్రసంగంలో వివరించారు.

అధికారయుత బోటు ధరల మీద చైనా దురాక్రమణకు పూర్వం 1961 తరువాత రోజున 183 శాతం పెరిగినవని, 4 సంవత్సరాల లోపుకాలంలో ధరలస్థాయి 60 శాతం పెరిగిందని, మన వ్యాపారం చేస్తున్న యితర దేశాల ధరల పెరుగుదల స్థాయితో పోల్చి చూస్తే, భారత దేశంలో ధరల స్థాయి మరీ ఎక్కువగా ఉన్నదని ఆయన తెలిపారు.

స్టాలిన్ గ్రాడ్ పై జరిపిన ఆలోచన లేకుండా, విదేశాలపై ఆధారపడడం మూలంగానే రూపాయి విలువ తగ్గింపును దారితీసినవని ఆయన తెలిపారు.

మనం ఉన్న పరిస్థితులలో బోటు లాంటి విషయం అనవసరమని అంగీకరించే వారిలో తాను ఒకడనని ఆయన అన్నారు.

పన్నుల ప్రభావం అధికంగానే ఉండవచ్చు. దీనిని సమతూకం ప్రయత్నం హేతుబద్ధం అని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

బోటు లాంటి విషయం ప్రమాదకరమైన వాటిలో ఒకటి. దీని ఫలితాలు గత కొద్ది సంవత్సరాలలో ఏర్పడే పరిస్థితులు అర్థాన్ని సంతరించుకొన్న సమయంలో యితర పరిశ్రమలకు నెలకొన్నదని అన్నారు.

అది రాజకీయ విపత్తు. ప్రస్తుత అవకతవకలను దారితీసిన తగ్గింపు వ్యయాన్ని గురించి ఆలోచించాలి. భవిష్యత్తులో అదే రకమైన తప్పుదాన్ని చేయకుండా ఉండటానికి అలా ఆలోచించడం చాలా ముఖ్యం గత తప్పిదాలను గ్రహించడం పాఠ్యపుస్తకాలపుస్తకం వారంగా ప్రత్యేకించాలు ఈ అంశాన్ని పేర్కొంటున్నానని ఆయన తెలిపారు.

ప్రభుత్వం పీపిడమైన పద్ధతులు తీసుకున్నప్పటికీ ధరల స్థాయి పెరుగుదలను నివారించడం అసాధ్యమని అన్నారు.

గతంలో మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రూపాయి విలువ తగ్గింపు పరిణామ ఏర్పడకుండా ప్రయత్నించారని ఆయన తెలిపారు.

ప్రతిదానా ప్రాథమిక క్రమశిక్షణ, సమన్వయ, సమర్థతను కొంతమేరకు పాటిస్తే మన విలువ తగ్గింపు తొలగించవచ్చు. ఇది సమయమంటే దిగువపని నుంచాలి, పనిమీద శ్రద్ధాసక్తులతో నిమగ్నులయి ఆయన పేర్కొన్నారు.

గతంలో మనం చేసిన తప్పిదాల వల్లనే రూపాయి విలువ తగ్గింపు వచ్చి ఏడిందని ఆయన చెప్పారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి రూపాయి విలువ తగ్గింపు పురుగుపట్టిస్తూ ప్రసంగించారు.

ఆంధ్ర కాంగ్రెస్‌లో 'విచిత్ర కలయిక'పై ఢిల్లీ వర్గాల వ్యాఖ్య

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 19

ఆంధ్ర కాంగ్రెసు రాజకీయాలలోనున్న కొలది కాలంలోనే విచిత్రమైన పరిణామాలు సంభవమని ఇక్కడ రాజకీయ పరిశీలకులు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గాన్ని అణచివేయడానికి రాష్ట్రంలోని హేమాహేమీలంతా విచిత్ర కలయికను రూపొందించుకొనడం ఈ పరిశీలకులు గుర్తిస్తున్నారు.

అయితే ఒక్క ముఖ్యమంత్రిని ఎదుర్కొనడానికి "ఇద్దరు కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు" ముగ్గురు కేంద్రమంత్రులు, ఇద్దరు రాష్ట్ర మంత్రులు తన పూర్వ శత్రుత్వాన్ని మరచుకొని, హఠాత్తుగా కౌగిలించుకొనడం బలాన్ని సూచిస్తున్నదా? బలహీనతను సూచిస్తున్నదా? అని ఈ పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

అదీకాక, కేంద్ర కాంగ్రెసు నాయకత్వంలోని కామరాజ్, శ్రీమతి ఇందిరాగాంధీల అండదండలు ఆంధ్రకు సంబంధించినంత వరకు ముఖ్యమంత్రికి లభిస్తాయా? లేక కొత్త 'కలగూరగంప'కు లభిస్తాయా అన్న అంశం కూడా ఇక్కడ రాజకీయ వర్గాలు పరిశీలిస్తున్నారు.

తనను భ్రష్టు పట్టించడానికి గట్టిగా ప్రయత్నించిన శ్రీ ఎన్. సంజీవరెడ్డి, శ్రీ సంజీవరెడ్డిగారితో శ్రీ సంజీవయ్య ఒక అరగంటసేపు దర్బారులో ఎలా తాదాత్మ్యం పొందగలిగారు? ఇందులో రాజకీయ ఎత్తుగడ లేమైనా దాగివున్నాయా? అని కూడా ఆ వర్గాలవారు అనుమానిస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డితో శ్రీ సంజీవయ్య రాజీపడడానికి శ్రీమతి ఇందిరాగాంధీ ఒప్పుకొనడంలోని అంతర్యం ఏమిటి? అసలు శ్రీ సంజీవరెడ్డిమీద సదభిప్రాయం ఏర్పడడం అంత తేలిక కాదు. ఈ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

రూపాయివిలువ తగ్గింపుపై కాంగ్రెస్‌లో తనపై రాబోతున్న తిరుగుబాటును తప్పుకొనడానికి ఆమె శ్రీ సంజీవరెడ్డి సహాయం స్వీకరించడానికి సిద్ధపడుతున్నదా? అని కూడా ఇక్కడ రాజకీయ వర్గాలలో చర్చిస్తున్నారు.

ఎన్నికలు జరిగేవరకు మంత్రివర్గంలో మార్పులు జరగవన్న వైఖరిని తీసుకొన్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఆంధ్ర వ్యవహారాలలో ఎట్టి వైఖరి అవలంబించుతారో అన్నది యింకా తేలవలసి వున్నది.

వీటన్నిటివల్ల ఆంధ్ర కాంగ్రెసులో ఏ వర్గానికి పైచేయి కాగలదనేది ఇప్పుడప్పుడే చెప్పడం కష్టమని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

కమ్యూనిస్టు లెజిస్లేచర్ పార్టీ సమావేశాలు

హైదరాబాద్, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం ఇక్కడ 22 జూన్ ఉదయం, సర్వసభ్య సమావేశం అదేరాత్రి జరుగుతుంది. సమ్యులంతా సమావేశానికి తప్పక హాజరు కావాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధరల పెరుగుదల నిరోధక ఉద్యమం

10 మంది కమ్యూనిస్టులకు జైలు శిక్ష

ఉప్పులూరి, జూన్ 19

కచ్‌రోడ్ తహసీల్ కార్యాలయం ముందు నిన్న "ధరల పెరుగుదల భూతం" దిష్టిబొమ్మకు అంత్యక్రియలు జరిపిన భారత సభ్యుడు భారవి భారతీయతో సహా 10మందికమ్యూనిస్టులకు ఒక్కొక్కరికి 10 రోజులు జైలుశిక్ష విధించారని నేడిక్కడికి అందిన వార్తలు తెలుపుకున్నాయి.

అజ్మీర్ దగ్గర ఘోర రైలుప్రమాదం

అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్‌బండితో ఢీకొనటంతో 15 మంది దుర్మరణం: 60 మందికి పైగా గాయాలు

జయపూర్, జూన్ 19

అహమ్మదాబాద్-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ రోజుఉదయం అజ్మీర్‌కు ఉత్తరంగా 13 కిలోమీటర్ల దూరంలో వున్న లాడ్‌పురా స్టేషనువద్ద ఆగివున్న ఒక గూడ్సుబండితో ఢీకొన్నది.

ఈ ప్రమాదంలో 15 మంది మరణించినట్లు, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడినట్లు యిక్కడకు వర్తమానం అందింది.

క్షతగాత్రులను అజ్మీర్‌లోని ఆసుపత్రికి తరలించారు.

నేటి ఉదయం 7.50 గంటలకు ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఒక రైలుపెట్టె, ఒక లగేజ్ వాన్ పూర్తిగా ధ్వంసమయ్యాయి.

గాయపడిన వారిలో 43 మందిని వికోరియా ఆస్పత్రిలోను, రైల్వే ఆస్పత్రిలోనూ చేర్చారు. ఆస్పత్రికి తీసుకువెళ్ళేదారిలోనే ముగ్గురు క్షతగాత్రులు మరణించారు.

ఈ ప్రమాదంలో 7 గూడ్సు వాగన్లు పట్టాలు తప్పుకుపోయాయి.

నేటి ఉదయం భారీ వర్షాల మూలంగా రక్షణ కార్యక్రమాలకు అవరోధం కలిగింది.

ఈ ప్రమాద కారణాలను పరిశీలించే నిమిత్తం రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్, రైల్వేబోర్డు సభ్యులు శ్రీ జి. సి. దల్లా హుటాహుటిన ప్రమాద ప్రాంతానికి వచ్చారు.

రాష్ట్రపతి సంతాపం

ఈ రైల్వేప్రమాదం జరిగిందనురాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, రైల్వేమంత్రి శ్రీ పాటిల్ తమ సంతాపాన్ని ప్రకటిస్తూ మృతుల కుటుంబాలకు తమ సానుభూతి తెలుపుతూ మన్నుటిస్తూ అన్నారు.

ఈనెల 13 వ తేదీన మాతుంగాపద్ద జరిగిన రైలు ప్రమాదం నుండి తాలింపు కోలుకోలేనిదే. అది అలా వుండగా మరొక విషాద సంఘటన జరిగిందనిఆయనఅన్నారు.

"దురదృష్టం వట్టి పీడిందడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి" అని అన్నారు.

ఈ ప్రమాదాలకు విద్రోహ చర్య కారణమై వుండుందని భావిస్తున్నారా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ అస్సాంలోనూ, భాగల్పూర్ (బెంగాల్) వద్ద జరిగిన కొన్ని రైల్వేప్రమాదాలకు నిస్సందేహంగా విద్రోహ చర్యలే కారణమన్నారు.

అయితే మాతుంగా వద్ద జరిగిన రైల్వే ప్రమాదానికి విద్రోహచర్య కారణమని తాను భావించడం లేదన్నారు.

ఇటీవల జరిగిన రెండు ప్రమాదాలు ఉద్యమంపూర్వ జరగడం కాకతాళీయమన్నారు. వీటికి సిగ్నలింగ్, రైల్వే మార్గాల మార్పు సమయంలో పొరపాట్లు కారణం కావచ్చు నన్నారు.

'అనావృష్టి ప్రాంతాల అభివృద్ధిని జాతీయ సమస్యగా చేపట్టాలి'

కేంద్రప్రభుత్వానికి తిరుపతిలో జరిగే నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులసభ విజ్ఞప్తి

తిరుపతి, జూన్ 19

దేశంలో అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి సమస్యను జాతీయ సమస్యగా పరిగణించి దాని పరిష్కారానికి దీర్ఘకాలిక చర్యలు గైకొనాలని, నేడిక్కడ ప్రారంభమైన ఆంధ్ర, మైసూరు, మద్రాసు, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

శాస్త్రవేమన్ విశ్వవిద్యాలయం, గంగికేంద్రాలు ప్రారంభించవలసిందే తాత్కాలిక చర్యలు ఈ సమస్యను పరిష్కరించడానికి ముఖ్యమంత్రులు స్పష్టం చేశారు.

నేటినుండి రెండు రోజులపాటు జరిగే ఈ నాలుగురాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి అయా రాష్ట్రాల నీటిపారుదలశాఖా మంత్రులు ఆంధ్ర,మైసూరురాష్ట్ర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు సైతం హాజరైనారు.

దీనికి ముందు కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలోని సహజ వనరులను పూర్తిగా సక్రమంగా ఉపయోగించుకొనడంలో ప్రాంతీయ ప్రయోజనాలు అవరోధం కాకూడదన్నారు.

ఈ నాలుగు రాష్ట్రాలలో వర్షాభావ పరిస్థితి దాపురించినందున నీటివనరుల గరిష్ఠ ప్రయోజనం మేరకు ఉపయోగించుకొనడానికి ఈ నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య సహకారం అత్యవసరమన్నారు.

అంతరాష్ట్రీయ నీటివనరుల ఉపయోగం, తదితర విషయాలపై ప్రణాళిక కమిటీ సిఫారసులను అమలుపరచవలసిన పాలిత రాజకీయాలు ఏర్పరచేయవలసిన అవసరం అన్నారు.

నదీజలాల పంపకానికి ఒప్పందానికి రండి

కృష్ణ, గోదావరి నర్మదా నదీజలాల పంపకం విషయంలో పాలక ప్రాంతీయ ప్రయోజనాలను తప్పనిసరిగా ఒప్పందానికి రావలసిందిగా అయన ముఖ్యమంత్రులను విజ్ఞప్తి చేశారు.

రైల్వే స్టేషన్లలోనూ, రైల్వే మార్గాల వెంట జరుగుతున్న ప్రమాదాలను ప్రస్తావించి ఈ ప్రమాదాలకు ఉపయోగించుకొనకుండా ఉండడానికి రావలసినన్నీ సమకూర్చుతామని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

పన సంపదను పెంపొందించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం అందరూ పూర్తిగా ఉపయోగించుకోవాలన్నారు.

పర్యాటక పరిస్థితులను వైశాఖ తత్ఫలాని నిలబడి అధిక ఫలితాలు అయి చేయగలగాలన్నారు. ఏ తరంలను కనుగొనవలసినప్పుడు వ్యవసాయ పరిశోధనా సంస్థలకు తాను కోరానని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

దేశం అత్యంత కీలక పరిస్థితి నెదుర్కొంటున్నదని, దీనిని గమనించి అనేక సమస్యలను పరిష్కరించవలసి వున్నదనీ ఆయన అన్నారు

ఈ లక్ష్యాధారకు మంచి క్రమశిక్షణ సదవగాహన అవసరమన్నారు. దానికి ముఖ్యమంత్రులు మార్గదర్శకులు కావాలన్నారు.

కొరత ప్రాంతాల్లో కరువు పరిస్థితులను తొలగించడానికి అధిక కేటాయింపులను ఎప్పుడు చేయడం ఒక్కడే సరిపోదన్నారు. అధిక వనరులన్నీ సక్రమంగా వినియోగించబడుతున్నాయన్న గ్యారంటీ లేదన్నారు.

అధిక వనరులనుండి గరిష్ఠ ఫలితాలను పొందడానికి అధికంగా వ్యయంచేయడం రూపాయి విలువ తగ్గింపుకు ఒక కారణమని సమర్థించుకొన్నారు.

మానవ, భౌతిక వనరులను ఎప్పుడూ వినియోగించుకొనకుండా అధిక కేటాయింపులు పెంచితే అవసరం ప్రయోజనానికి ప్రాధాన్యతనిస్తుందన్నారు.

అందరూ ఉన్న మిగులు నీటి వనరుల గురించి భూగర్భ జలాలను గురించి సర్వేజరగాలన్నారు.

సాంకేతిక శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించడం అందరూ పూర్తిగా ఉపయోగించుకోవాలన్నారు.

వర్షాధార పరిస్థితులను పైశాఖ తత్ఫలాని నిలబడి అధిక ఫలితాలు అయి చేయగలగాలన్నారు. ఏ తరంలను కనుగొనవలసినప్పుడు వ్యవసాయ పరిశోధనా సంస్థలకు తాను కోరానని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

పన సంపదను పెంపొందించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం

(మిగతా 5 వ పేజీలో)

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో ఇందిర ప్రభుత్వంపై అభినందన తీర్మానం

ప్రతిపాదించడానికి ముమ్మరీ వర్గం యత్నం

('విశాలాంధ్ర' ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 19

రూపాయి విలువ తగ్గింపు సమస్యపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని అభినందించడానికి ముమ్మరీ వర్గం గట్టిగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది.

పార్లమెంటు సమావేశానికి ముందుగా, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముమ్మరీ అనుయాయులు కొందరు ఒకటి రెండు రోజులలో కోరబోతున్నారు.

ఇందిరాగాంధీ ప్రభుత్వంపై కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించ నున్నందున, ఆ సమస్యపై ముందుగానే కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించాలని ముమ్మరీ వర్గం పట్టుబడుతుంది.

రూపాయి విలువ తగ్గింపు వంటి సమస్యపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని అభినందించడం సమంజసం కాదన్నది. సాధారణంగా శ్రీమతి ఇందిరాగాంధీని బలపర్చే వర్గాలు ఈ సమస్యపై అదేమీ అభినందించడానికి ముందుకు రావచ్చునని ముమ్మరీ వర్గం అనుకున్నది.

రూపాయి విలువ తగ్గింపును శ్రీ ముమ్మరీ కూడా గట్టిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తున్నది. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ కూడా రూపాయి విలువ తగ్గింపును వ్యతిరేకిస్తున్నారు.

రూపాయి విలువ తగ్గింపును వ్యతిరేకిస్తున్న కాంగ్రెసు వర్గాల నేతలంతా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో ఈ సమస్యపై జరిగే చర్చ సందర్భంలో నిరూపితం కావాలని, వారు నిజంగా రూపాయి విలువ తగ్గింపును వ్యతిరేకిస్తున్న పక్షంలో పార్టీ సమావేశంలో అభినందన తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయాలని ముమ్మరీ వర్గంవారు వాదిస్తున్నారు.

ముమ్మరీ వర్గం ప్రతిపాదించే అభినందన తీర్మానం పార్టీలో నిగ్గుతేలడానికి అవకాశం లేకపోయినా, ఇందిరాగాంధీ ప్రభుత్వానికి మాత్రం ఇది కొంత యిబ్బంది కల్గించవచ్చునని ఇక్కడ రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

హార్డ్‌స్టుకు కమ్యూనిస్టుపార్టి నిర్ణయం

తెనాలి, జూన్ 19

జూలై 25 నుండి ప్రారంభమయ్యే లోక్‌సభ వర్షాకాలసమావేశంలో తమపార్టీ ప్రముఖ ఇందిరాగాంధీ ప్రభుత్వంపై ఒక అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతుంది అని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ యం. బసవపున్నయ్య నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

రూపాయి విలువ తగ్గింపు,ఆహారసంక్షోభం జీవితావసర వస్తువుల ధరల పెరుగుదల సమస్యలను పురస్కరించుకొని యీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన తలపెట్టామని ఆయన చెప్పారు. గత వారంలోజరుగుతూ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న వారి పార్టీ కేంద్ర కమిటీ పరిశీలిస్తున్న తీర్మానాలు కూడా ఆమోదించింది.

మహారాష్ట్ర, మైసూరు సరిహద్దు వివాదంపై చేసిన తీర్మానంలో, ఆ వివాదాన్ని గ్రామాల ప్రాతిపదికపైన మాత్రమే సంతృప్తికరంగా పరిష్కరించడం సాధ్యపడుతుందని తెలియజేయబడింది.

ప్రసంగ దాడ్‌మింటన్ పోటీలు నిర్వహణలో పూర్తిగా మార్పులు చేయాలని భారత బ్యాడ్మింటన్ సంస్థ ఉపాధ్యక్షులు చెప్పారు.

మాచెర్ల కార్మిక సమ్మె నిషేధానికి యత్నం

మేనేజిమెంటు ప్రతినిధుల హైద్రాబాద్ యాత్ర; కార్మికులపై పోలీసు జులుం

(విశాలాంధ్ర విలేకరి)

మాచర్ల, జూన్ 19

మాచర్ల రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు తమ న్యాయమైన కోర్కెల సాధనకై గత నాలుగు రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను నిషేధింప జేయడానికి మేనేజిమెంటు ప్రతినిధులు హడావిడిగా హైద్రాబాద్ వెళ్ళినట్లు తెలుస్తున్నది.

మాచర్ల, జూన్ 19

మాచర్ల రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు తమ సమ్మెను నేటి వరకు జయప్రదంగా కొనసాగించారు.

ఈ మేనేజిమెంటు క్రింద పున్న పద్రాపు సెంట్రల్ వర్క్సుపాలు కార్మికులూనూ ఈ నెల 13 వ తేదీనుండి సమ్మెజేస్తున్నారు. మేనేజిమెంటు లాకౌటును ప్రకటించింది.

మాచర్ల సిమెంటు కార్మికుల కోర్కెల విషయంలో మాకు కొన్ని సమస్యలను పారిశ్రామిక వ్యాజ్యాలానికి పంపేటట్లుచేసి, ప్రభుత్వంలో సమ్మెను నిషేధింపజేయించాలని కృషిచేసే నిమిత్తం మేనేజిమెంటు ప్రతినిధులు హైద్రాబాదువెళ్ళినట్లు తెలుస్తున్నది.

అదేరంగా నిషేధింపక పోతే లాకౌటు చేస్తామని మేనేజిమెంటు బెదిరిస్తున్నట్లు తెలుస్తున్నది.

సమ్మెజేస్తున్న కార్మికులపై గుర్కాల సర్కిల్ ఇన్‌స్పెక్టరు మేనేజిమెంటు సిద్ధపడుతో వారులు చేస్తూనే ఉన్నారు. ఇంట్లోఉన్న పనివారలనుకూడా అక్రమ అరెస్టులు చేయిస్తారని పూనుకుంటున్నారు.

గత సమ్మె సందర్భంలో పోలీసులు యిచ్చి సమ్మెను విరమింప జేసిన పెద్దలు, సమితి అధ్యక్షులు, గ్రామ సర్పంచ్,

(మిగతా 5 వ పేజీలో)

విశాలాంధ్ర

ప్రజలపై దమనకాండకు ప్రభుత్వ సన్నాహాలు

రూపాయి విలువ తగ్గింపు జరిగిన మరుక్షణం నుండి ధరలను విపరీతంగా పెంచివేసిన సంఘ విద్రోహశక్తులను కఠినంగాశిక్షించడానికి ప్రభుత్వం ఎట్టి ఆర్డినెన్సును జారీచేయలేదు; ప్రజలను బాహాటంగా కొల్లగొట్టే దొంగవర్తనులను, అక్రమ లాభార్జనపరులను ఎక్కడికక్కడ పట్టివేసే అసాధారణాధికారాలను ప్రభుత్వం స్వీకరించలేదు. ప్రజల ఆహారాన్ని, మందులను, నూనెలను ఒకటేమిటి ప్రజలు వినియోగించే ప్రతీ వస్తువును కత్తి చేస్తున్న నరరూప రాక్షసులను పట్టుపెట్టడానికి విశేషాధికారాలను చేత బుచ్చుకొనాలనే తలంపు ప్రభుత్వానికి రాలేదు. ప్రభుత్వ కళ్లలో దుమ్ముకొట్టి వందల కోట్ల రూపాయల ఆదాయపు పన్ను ఎగవేసేవారిని, వేల కోట్లగుప్తధనం ప్రోగుచేసినవారిని బైటకులాగి జైలు కటకటాల్లో నిర్బంధించగల్గిన సత్తా ఈ ప్రభుత్వం ప్రదర్శించలేదు. ప్రస్తుతాధికారాలు అట్టి సత్తా యివ్వకపోతే మరిన్ని అధికారాలు స్వీకరించాలని ప్రభుత్వానికి తోచలేదు.

అంటే యే ప్రజల వోట్లతో ప్రభుత్వాధికారంలోకి వెళ్ళారో ఆ ప్రజలకోసం ఆప్రభుత్వాధికారం వినియోగించబడదు; అయినా "ఇది ప్రజా స్వామ్యం. ఇదిప్రజల ప్రభుత్వం. పైగా ఇదిసోషలిస్టునమూనా సమాజం లక్ష్యంగా పెట్టుకొన్న ప్రభుత్వం." అని వేదికలపై నుండి ఉపన్యాసాలు మాత్రం నిత్యం వినిపిస్తూ వుంటాయి.

అందుచే ప్రజలు తమంతతాము తమ ప్రాణాలను నిలుపుకోడానికి, ధరలను పెంచే వారిపైన, ఆహారాన్ని జీవితావసరవస్తువులను దొంగతనంగా నిల్వచేసే వారిపైన ఆందోళనకు కార్యాచరణకుదిగితే, దొంగ నిల్వలను బైటికి లాగితే దొంగ రవాణాను పట్టుకుంటే అధిక ధరల కనుగుణ్యంగా వేతనాలు పెంచాలని ప్రదర్శనలు సమ్మెలుజరిపితే అప్పుడుప్రభుత్వం చట్ట రక్షణకు పూనుకుంటుంది. ఈ 'అరాజకాన్ని' అణచివేయడానికి రంగంలోకి దిగుతుంది. అశాంతిని, భద్రతా రాహిత్యాన్ని చక్కబెట్టడానికి వెంటనే పోలీసులు వీధుల్లోకి వస్తారు. 144 సెక్షను జారీచేస్తారు. నిషేధాజ్ఞలు, బాష్పవాయు ప్రయోగాలు, తుపాకి కాల్పులు, కర్ఫ్యూ విధింపులు వగైరా ప్రభుత్వ నిర్బంధ యంత్రాంగమంతా ప్రజలపై విరుచుకుపడుతుంది.

ఇందిరాగాంధి ప్రభుత్వం రూపాయివిలువ తగ్గించిన పిమ్మట, దేశంలో తీవ్ర అల్లకల్లోలం ఏర్పడింది. ధరలు పెరిగిపోయి, ప్రజలు ఎంతో అలజడి చెందుతున్నారు. జాతీయ ప్రయోజనాలకు జరిగిన ద్రోహానికి కొన్ని కాంగ్రెస్‌వర్గాలతోసహా దేశంలోని అన్ని రాజకీయ పక్షాలవారు, పారిశ్రామికులు, వ్యాపారవర్గాలు, ఆర్థిక వేత్తలు, మేధావులు, ట్రేడ్ యూనియన్ వర్గాలు తీవ్ర అసంతృప్తి, ప్రాతికూల్యం ప్రదర్శించుతున్నారు.

ఈ తీవ్ర అసంతృప్తి, ప్రాతికూల్యం దేశంలో ఇదివర కెన్నడూ లేనంత విస్తృత ప్రజా ప్రదర్శనల రూపం ధరించబోతున్నది.

ఇందిరాగాంధి ప్రభుత్వం, దేశ ప్రజలపైన, పార్లమెంటుపైన సతీసిన ఈ దొంగదాడు దెబ్బకు-దెబ్బగా కమ్యూనిస్టుపార్టీ దుగిలిన వామపక్ష ప్రజాతంత్రశక్తు లన్నిటి సహకారంతో భారత జాతీయ సమరాలలో భారత జాతీయ కాంగ్రెస్ యత్తమవుతూంది. అంటులో భాగంగా సెప్టెంబరు 1వతేదీనపార్లమెంటు ఎదుట బ్రహ్మాండమైన ప్రజా ప్రదర్శనను సన్నాహాలు జరుపుతూంది. రూపాయి విలువ తగ్గింపు దుష్ఫలితాలను ఎదుర్కొనడానికి, తమ జీవన ప్రమాణాలను నిలబెట్టుకోడానికి కార్మిక వర్గం సమ్మెపోరాటాలకు దిగడానికి సన్నద్ధమవుతూంది. మధ్య తరగతి ఉద్యోగులు ప్రభుత్వోద్యోగులు కూడా ఉధృత ఘోరాటాలకు దిగుతున్నారు.

స్వార్థపరవర్గాల ఆటకట్టించలేని ఇందిరాగాంధి ప్రభుత్వం వారి ప్రయోజనాలకోసం, దేశ ప్రజల ప్రయోజనాలకు తీరని ద్రోహంచేసిన ప్రభుత్వం దేశంలో ఉవ్వెత్తుగా లేవనున్న ప్రజల పోరాటాలను ఎదుర్కొనడానికి ప్రస్తుతం వున్న అధికారాలనుగాక విశేషాధికారాలను స్వీకరించడానికి తయారవుతుంది.

అందులో ఒక భాగమే ఈ నెల 17 వ తేదీన రాష్ట్రపతి జారీ చేసిన చట్టవిరుద్ధ కార్యకలాపాల (నిరోధక) ఆర్డినెన్సు.

దేశంలో వేర్పాటు ధోరణిప్రదర్శించిదేశవిచ్ఛిత్తికి దారితీసేవారిని, భారతదేశంలో అంతర్భాగంగా ఉన్న ఒకప్రాంతం సర్వసత్తాక ప్రతిపత్తిని ప్రశ్నించే వారిని శిక్షించే పేరుతో ఈఆర్డినెన్సును జారీచేశారు కానిఅందులో ప్రధానాంశంఅదికాదు ఆర్డినెన్సుపేరే చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక ఆర్డినెన్సు. అంతేకాని వేర్పాటు ధోరణుల నిరోధక ఆర్డినెన్సుకాదు.

అధికారంలోవున్న ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ప్రతీచర్య చట్టవిరుద్ధ చర్యగానేనిర్వచించి ఈఆర్డినెన్సునుప్రతీ ప్రదర్శనపైన సమ్మెపైనడద్యమంపైన ప్రయోగించవచ్చు. పౌరసత్వ హక్కులను పూర్తిగా అరికట్టవచ్చును. అంటే ఒక్కమాటలో ఈ ఆర్డినెన్సువల్ల అన్ని ప్రజోద్యమాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి, రాజకీయ ప్రత్యర్థి సంస్థలను నిషేధించడానికి ప్రభుత్వానికి విశేషాధికారాలు సంక్రమిస్తాయి.

వేర్పాటు ధోరణులను, దేశ సమగ్రతకు భంగంకల్గించే శక్తులను ప్రభుత్వం కోర్టులో విచారించి శిక్ష విధించడానికి ఎవరికీ ఎట్టి అక్షేపణ ఉండదు. దేశ శ్రేయస్సును కోరే ఎవరూ దీనిని కాదనరు. కాని ఇందులు ఒక ఆర్డినెన్సును ఆకస్మికంగా జారీచేసి దీని మాటున ప్రభుత్వ విధానాలపట్ల తమ అసమ్మతిని ప్రాతికూల్యాన్ని ప్రదర్శించే ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాయడానికి తీవ్ర నిరంకుశాధికారాలను ప్రభుత్వం స్వీకరించుతోంది.

ప్రజా విశ్వాసాన్ని కోల్పోయినఇందిరాగాంధి ప్రభుత్వం ఆర్డినెన్సులతోనే ఇక ప్రజలను పరిపాలించడానికి సన్నద్ధమవుతూందని దీనినిబట్టి స్పష్టమవుతూంది.

ఆర్డినెన్సులతో రాజ్యం చేయగోరిన వారికి ప్రజలు తోగడ ఎటువంటిసమాధానం యిచ్చారో శ్రీమతి ఇందిరాగాంధికి తెలియదని అనుకోము. తెలిసే ఇట్టి నిరంకుశాధికారాల స్వీకారానికి ఆమె ప్రభుత్వం సంసిద్ధమైతే అందులు ప్రతిఫలం అనుభవించక తప్పదు.

పటాంచెరులో ఒక సంస్కృత కళాశాలను శ్రీ శ. శి. యస్. మీనన్ ప్రారంభోత్సవం చేశారు.

'కేవలంప్రభుత్వానిదే బాధ్యత కాదు'

రూపాయి విలువ తగ్గింపుపై ఆర్థిక మంత్రి సంజాయిషీ

హైద్రాబాద్, జూన్ 18

రూపాయి విలువ తగ్గింపుకు దాద్యురాలు ప్రభుత్వమేకాదు. అది ప్రభుత్వం పని కట్టుకుని చేసిన పనికాదు. అపూర్వమైనంత పెద్దపెట్టున యేర్పడిన వర్షాభావం, పాక్ దురాక్రమణ, కన్వర్టిబిలిటీ సమస్యలు నిలదొక్కుకోవడం - వీటన్నింటి ఫలితంగా యేర్పడిన, ప్రబలిన ఆర్థికసంక్షోభం, యివన్నీ కలిసి రూపాయి విలువ తగ్గింపుకు కారణభూతమైనాయి. అని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శరణ్‌సింగ్ నేడిక్కడ పారిశ్రామిక, వాణిజ్య వేత్తల ఒక సభలో చెప్పారు.

రూపాయి విలువ తగ్గింపువల్ల యేర్పడిన దుష్ఫలితాన్ని పర్యవసానాన్ని, వాణిజ్యవర్గాలు, వినియోగదారులు తోడ్పాటు లభిస్తే తప్పనిసరిగా అధిగమించవచ్చునని ఆయన చెప్పారు.

ప్రభుత్వ కార్యవల్ల ఏదేశాల్లో తప్పు, మన దేశంలో రూపాయి కొనుగోలుశక్తి యేమీ పడిపోలేదు. జీవితావసరవస్తువుల ధరలు పెరుగుదలకు యెలాంటి సబబూలేదు. అందుకని ధరలను అదుపులోపుంచేందుకు ప్రభుత్వంతో సహకరించడం ప్రతిఒక్కరి విధిఅని ఆయనఉద్బోధించారు.

నాకు, నాదేశ ప్రజలపట్ల సంపూర్ణమైన విశ్వాసం వుంది. దేశ ప్రజలంతా ఉత్పత్తిదారులూ, వాణిజ్యదారులూ అంతా ధరలను అదుపులో పెట్టకతప్పదే, దేశం మునిగిపోతుంది. దేశంతోపాటు వారు మునిగిపోతారు' అని ఆయన చెప్పారు.

ధరల అదుపుకు ప్రభుత్వం తీసుకోతలపెట్టిన కార్యక్రమాన్ని ప్రస్తావించి కేంద్రంలో యేర్పాటుచేసే 'కంట్రోల్ రూం' మంత్రివర్గంలో నెల్లు లాంటివి అని ఆయన చెప్పారు. అది జీవితావసర వస్తువుల ధరల పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం పెట్టుకొని, సమాచారం సేకరిస్తూ వుంటుంది. కేంద్ర ఆహార శాఖ కూడా యిలానే సమాచార సేకరణ జరుపుకూ వుంటుంది. కంట్రోల్‌రూం అంటే యింతకు మిన మరేమీకాదు. ఎక్కడయినా ధరలు పెరిగినట్లు కన్పిస్తే, అందుకు కారణాలేమో పరిశీలించి, తన్నివారణ చర్యలు తీసుకోవడ జరుగుతుంది. అని ఆయన వివరించారు.

దిగుమతి చేసుకున్న గోధుమ, వంటనూనెలు, పెట్రోల్, కిరోసిన్, డీజిల్ ఆయిల్ మొదలైనవాటి ధరలకు కంట్రోల్ ద్వారా గాక, పెద్ద సంఖ్యలో స్టోర్సుద్వారా పంపిణీ చేయడంద్వారా, ప్రజల్ని సంఘటితపరచడంద్వారా, అదుపులో పట్టడం జరుగుంది.

ధరలను యేస్థాయిలో నిలుపుదా మనుకుంటున్నారని ఒకరు మంత్రిని ప్రశ్నించారు. అత్యవసర వస్తువుల ధరలను యీనాడున్న వాటికంటె పెరగనివ్వరాదు. ఆహార ధాన్యాలను ప్రస్తుత స్థాయిలోనే అట్టిపెట్టాం, సాధ్యమైతే, కిరోసిన్, వంటనూనెల ధరలను తగ్గించాలని నా అభిలాష అని ఆయన జవాబిచ్చారు.

ఈ సంవత్సరం పన అవసరాలకు సరిపడేటంత ఎరువులు దిగుమతి కావచ్చునని ఆయన అశాభావం వ్యక్తం చేశారు.

డి. ఎ. హెచ్చింపు

కేంద్రం తన వుద్యోగులకు యేకపక్షంగా కనుపుత్వయం పెంచినందువల్ల దాన్నిసమానం లాప్రాలమీద పడకా అని మరొకరు ప్రశ్నించారు.

అందు రాయన రాష్ట్రాలను తానేమీ రానింపజోపడం లేదనీ, నాటికి స్వంత నిర్ణయాలు చేసుకునే స్వేచ్ఛవుందని జవాబిచ్చారు. రూపాయి విలువ సమస్యపైనే మరొకరు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, సంప్రదాయకంగానే రూపాయికి పౌండ్లతో సంబంధంవుందని చెప్పారు. మొదటిసారి పౌండు విలువ తగ్గినప్పుడు రూపాయి విలువ తగ్గించాల్సి వచ్చింది. డాలర్‌లోను, పౌండులోనూ యీనాడు రూపాయి మారకం బంగారం ప్రాతిపదికమీదవుంది. అందుకని రూపాయి విలువ బంగారం నిలవలపైన ఆధారపడింది అని ఆయన చెప్పారు.

బంగారం కంట్రోల్ పద్ధతి, స్వతహాగా మంచిదేనని తన అభిప్రాయమని ఆయన చెప్పాడు. అయితే ప్రభుత్వం ఆ విషయం పరిశీలిస్తున్నదని చెప్పారు.

ఈ పథకంవల్ల ప్రభుత్వం 55 కోట్ల ఖర్చు చేసి బంగారాన్ని పట్టుకోగలిగిందని ఆయన చెప్పారు.

గుప్తధనాన్ని అదుపుచేసేందుకు పెద్ద నోట్లను రద్దుచేస్తారా అని ఒకరు అడగ్గా, ఆ పద్ధతివల్ల చీకటిసొమ్ము, బహిరంగ సొమ్ముగా గూడా దెబ్బ తగులుతుంది అని ఆయన అన్నారు.

ఆయన మరోదోట హట్లాడుతూ బంగారం కంట్రోల్ పోలాలని కోరే వాళ్ళంతా. బంగారం దాచినవాళ్ళేనన్నారు. దేశంలోని 5 లక్షలమంది స్వర్ణకారులకు దీనివల్ల పునరావాస కల్పన జరిగితీరుతుందని చెప్పారు.

ఉస్మానియా మెట్రిక్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 26

1966 ఏప్రిల్‌లో జరపబడిన ఉస్మానియా విశ్వవిద్యాలయ మెట్రిక్ పరీక్ష ఫలితాలు దిగువ యివ్వబడినాయి.

మొదటి తరగతిలో యీ క్రిందివారు అర్హులు అయ్యారు:

53 : సాలె.

581 : సయ్యద్ అలీయుద్దీన్ అహమ్మద్

34 : ఒంపతి సదాశివరావ్

36 76 27 245 473 552 11 557

రెండవ తరగతి

3 8 12 15 23 25 26 29 41 46 49 51

63 65 73 74 114 23 31 37 45 202 06 23 47 48 51 59 63 307 63 81 97 401 20 27 43 53 550 61 74 602 13 23

మూడవ తరగతి: 2 16 17 33 35 56 64 70 88 89 101 12 20 40 41 59 55 80 88 91 213 17 27 30 46 56 93 304 07 11 20 22 24 31 33 50 53 69 71 85 88 93 408 23 29 47 88 505 07 10 32 36 51 55 58 79 85 93 600 04 12 27 31

జూన్ 25 తర్వాత అభ్యర్థులకు నేరుగా మార్కులు పోస్టులో పంపబడతాయి.

కమ్యూనిస్టుపార్టీని తాము చీల్చినమాట నిజమేనని శ్రీ బసవపున్నయ్య ఒప్పుకోలు

కమ్యూనిస్టుపార్టీని, శ్రీ డాంగేను నిందిస్తూ విజయవాడ సభలో ప్రసంగాలు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, జూన్ 19

కమ్యూనిస్టుపార్టీని తాము చీల్చినమాట నిజమేనని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్య గత రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ లక్ష్యాన్ని జరిగిన ఈ సభలో ఆ పార్టీ అగ్ర నాయకులలో ఒకప్రముఖ శ్రీ బి. టి. రణదివే కూడా ప్రసంగించారు.

శ్రీ బసవపున్నయ్య తన మూడూలు ధోరణిలో ప్రసంగాన్ని ప్రారంభించి ఈ క్రింది విధంగా సాగించారు:

మృతపీడుల సంస్కరణార్థం మనం యీ బహిరంగసభను యేర్పాటు చేశాము. ఏ లక్ష్య సాధనకోసం మృతపీడులు తమ ప్రాణా లర్పించారో ఆ లక్ష్యాన్ని మా పార్టీ కృషి చేస్తున్నది. కాని వారికి వారసులమని చెప్పుకుంటూ యీ లక్ష్యాలకు భిన్నంగా, ఒక దోస్తును తగిలించుకొని కమ్యూనిస్టు పార్టీవారు పూరేగుతున్నారు. పార్టీలో చీలిక వెందుకు యేర్పడిందో కాంగ్రెస్ ప్రభుత్వంయెడల ఏ వైఖరి అవలంబించాలో దానిని ఏవిధంగా నిర్వహించాలి అన్న సమస్యపై మేము పార్టీని చీల్చాం. మా 'రివిజనిస్టులు' వాళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అభివృద్ధికాముక ప్రభుత్వంగా చూశారు. మేము కాంగ్రెస్ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని సరిగా గమనించలేదని అన్నారు. పంచవర్ష ప్రణాళికలు తప్పుగా అంచనా వేస్తున్నామన్నారు. దూస్వామ్య ప్రభుత్వం, గుత్త పెట్టుబడిదారుల ప్రభుత్వం అని మేము చెప్పాము. ఇలా చెప్పడానికి బుద్ధి అక్కరలేదు.

కాంగ్రెస్‌ను ఓడించడానికి జనాన్ని సమీకరించాలని, వారిని గడ్డపెంచాలని 1962 లో మృతపీడుల పేరుతో ఓట్లు సంపాదించాము. 1957 లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రయత్నం చేశాము. 27 లక్షల ఓట్లు వచ్చాయి.

కాంగ్రెస్ - స్వతంత్రపార్టీలు ఐక్యతగా వుండిగెల్చారు. మావాళ్ళను జబ్బుమొదలైంది. మేము కాంగ్రెస్ అభ్యుదయాన్ని చూడలేదని మావాళ్ళు (రివిజనిస్టులు) అన్నారు. పంచవర్ష ప్రణాళికలు మొదలయ్యాయి. ఫరవాలేదు దేశం పురోగతి సంపాదిస్తుందని గోల పెట్టారు. దానితో మేము విభేదించాము. ప్రభుత్వం యెలా మా వైఖరి 'మావాళ్ళకు' భిన్నంగావుంది. చాలాకాలం మావారితో యీ సమస్యపై సతమతమయ్యాము. ఈసంస్కారం యిక సాగిపోతుందని అనుకోలేదు. "మావాళ్లు" (రివిజనిస్టులు) మృతపీడుల అళయాలను అమ్మివేశారు.

కమ్యూనిస్టుపార్టీ దుకాణాన్ని అమ్మివేశారు. ఇంతలో చైనా సంఘర్షణవచ్చింది. అతివాద వర్గానికి చెందినవారి జాబితా ప్రభుత్వానికి, నందూకు అందచేశారు. ప్రభుత్వం యెవరు ఏ వైఖరి అవలంబిస్తున్నారో, యెవరు ప్రమాదమో కనిపెట్టారు. మమ్మల్ను అరెస్టుచేశారు. 1962 లో చైనా వచ్చి వారికి రావలసిన రెండు దెబ్బలు వేసుకొనిపోయింది. వారి దోపిడి జారిపోయిన తరువాత మమ్మల్ను అరెస్టు చేశారు.

అసలు కమ్యూనిస్టుపార్టీ ఎవరన్నసమస్య వచ్చింది. మేము జైలులో వుండగా, దొంగ సభ్యత్వం చేర్చారు. వాని మేము గూడా కలబడ్డాం. ఈ విషయం అంతా నందా చూస్తున్నారు.

రివిజనిస్టులను పుంజుకోనని చెప్పడమ్యం నందరినీ అర్థాచేశారు నందా, అయినా మా ప్రక్కనే జనం వున్నవిషయం బుజువయింది. అన్ని రాష్ట్రాలలోనూ మారే మెజారిటీవుంది. కలకత్తా కాంగ్రెస్ నాటికి మారే అధిక సంఖ్యాబలం వున్నారు.

నందా సలహా యిచ్చాడట!

మమ్మల్ని జైల్లోపెట్టి నందా తన అనుచరులైన 'మావాళ్ళను' దేశంలో పరిటేసి దొంగ సభ్యత్వంచేర్చి అసలు కమ్యూనిస్టు పార్టీగా తయారుకమ్మని సలహాయిచ్చాడు. అనుకున్నట్లు మేము జరుగలేదు. మేము జైల్లో వుండగా దేశవ ఎన్నికలు వచ్చాయి. మా సభ్యులు 40 మంది గెల్చారు. రివిజనిస్టులు ముగ్గురే గెలిచారు. వారి డిపాజిట్లు మహాసభకు 40 విదేశీ ప్రతినిధి పదవులు వచ్చాయి. వారికి సర్టిఫికెట్లు యిచ్చారు.

కేరళలో జరిగిన మైనారిటీ ప్రభుత్వానికి నేనైతే పురిటేసుకొని వచ్చేవాణ్ణి, వాళ్ళను దీవిం, నెత్తుకు లేదు.

పాత, చైనా సంఘర్షణలు శాంతియుతంగా పరిష్కరించాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీయే ముందర చెప్పింది. అంతపరకు భారత కమ్యూనిస్టుపార్టీ నోరుమెదపలేదు. ఉభయ దేశాలమధ్య శాంతియుతంగా పరిష్కారం చేసుకోవడానికి కొనిగిన శాస్త్రిగారితో సమావేశం ప్రతిపాదించగా తమ నినాదాలను భారత కమ్యూనిస్టుపార్టీ వారు మార్చివేసుకున్నారు.

రివిజనిస్టులను పుంజుకోనని చెప్పడమ్యం నందరినీ అర్థాచేశారు నందా, అయినా మా ప్రక్కనే జనం వున్నవిషయం బుజువయింది. అన్ని రాష్ట్రాలలోనూ మారే మెజారిటీవుంది. కలకత్తా కాంగ్రెస్ నాటికి మారే అధిక సంఖ్యాబలం వున్నారు.

నందా సలహా యిచ్చాడట!

మమ్మల్ని జైల్లోపెట్టి నందా తన అనుచరులైన 'మావాళ్ళను' దేశంలో పరిటేసి దొంగ సభ్యత్వంచేర్చి అసలు కమ్యూనిస్టు పార్టీగా తయారుకమ్మని సలహాయిచ్చాడు. అనుకున్నట్లు మేము జరుగలేదు. మేము జైల్లో వుండగా దేశవ ఎన్నికలు వచ్చాయి. మా సభ్యులు 40 మంది గెల్చారు. రివిజనిస్టులు ముగ్గురే గెలిచారు. వారి డిపాజిట్లు మహాసభకు 40 విదేశీ ప్రతినిధి పదవులు వచ్చాయి. వారికి సర్టిఫికెట్లు యిచ్చారు.

కేరళలో జరిగిన మైనారిటీ ప్రభుత్వానికి నేనైతే పురిటేసుకొని వచ్చేవాణ్ణి, వాళ్ళను దీవిం, నెత్తుకు లేదు.

పాత, చైనా సంఘర్షణలు శాంతియుతంగా పరిష్కరించాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీయే ముందర చెప్పింది. అంతపరకు భారత కమ్యూనిస్టుపార్టీ నోరుమెదపలేదు. ఉభయ దేశాలమధ్య శాంతియుతంగా పరిష్కారం చేసుకోవడానికి కొనిగిన శాస్త్రిగారితో సమావేశం ప్రతిపాదించగా తమ నినాదాలను భారత కమ్యూనిస్టుపార్టీ వారు మార్చివేసుకున్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీతాము ప్రజలముందువేసుకుడిపోతామన్నఆందనరో ఇప్పుడు కాంగ్రెస్‌ను ఓడించాలని భారత కమ్యూనిస్టు పార్టీ చెబుతున్నదనీ. ప్రభుత్వం వెంటనే రాజీనామాచేయాలని, కాంగ్రెస్‌ను ఓడించాలని ఇన్నాళ్ళుగా చెబుతున్న తమ నినాదాలను కొట్టివేశారని బసవపున్నయ్య ఆరోపించారు.

నెప్టెంబరు 1న దాంగేగారు మహాప్రదర్శనను యేర్పాటుచేయాలని అంటున్నారు. ఇవన్నీ ఒట్టికేకలు. భారత్ బంద్ అని యేవో పెద్దపెద్ద మాటలు అంటున్నారు. ఇది పరటు సంతకాల సేకరణ అని ఒక ఉద్యమాన్ని నిర్వహించారు. దద్దు ఖర్చుపెట్టి నాలుగుమూలలనుండి జనాన్ని ఢిల్లీకి తీసుకువచ్చారు.

డాంగేగారు భారతదేశంలో సోషల్ డెమొక్రాటిక్ రాజకీయాలుప్రవేశ పెడుతున్నారని శ్రీబసవపున్నయ్య ఆరోపించారు. అనేక రాష్ట్రాలలో తమకే మెజారిటీ వున్నదని ఆయన అన్నారు.

ఆంధ్రలో తమకే మెజారిటీ వుందని భారత కమ్యూనిస్టులవారు 'ఎంగిలి కూతలు' కూస్తున్నారని బసవపున్నయ్య అన్నారు.

ఆయన యిలా అన్నారు.

వాళ్ళ అయ్యగారి సొమ్ములాగా ప్రస్తుతం వున్న శాసనసభా స్థానాలను చూస్తున్నారు.

ఈ ప్రాంతీయదికపై వచ్చే సాధారణ ఎన్నికలలో సీట్లు కేటాయింపాలని అంటున్నారు. 1962 లో ప్రజలకు మాటలుచెప్పి యీసీట్లను మేము గెలిచాం. పక్షి వీళ్ళు దూలో ఎన్నికలలో కలిస్తే ప్రజలు చమ్ములను నిలవేస్తారు.

ఎక్కడ వీరు కలిసేది: గంగలో కలుపవలసినవారు "హాళ్ళు" సర్వనాశనకులాలాటివారు. పోలీసు యెక్కువగా పెట్టి కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రయత్నిస్తున్నారు."

రాజ్యసభ ఎన్నికలను గురించి ప్రస్తావిస్తూ శ్రీబసవపున్నయ్య, "వాళ్ళయ్య సొమ్ములాగా" తన స్థానాన్ని కాపాడాలని పట్టుబట్టారని అన్నారు. ఇప్పుడు లోలోపల నాయకుణ్ణి పార్లమెంటుకు పంపించారు. ఆయన యేమీ చేయలేకపోతారో తాను చూస్తానని అన్నారు.

ప్రస్తుతం పార్లమెంటులో వున్న సద్దం ఎల్లా రెడ్డిగారికి మాట్లాడాలో కూడా తెలియదని అయనను అసలు మాట్లాడకుండా చేశారాదని హేళన చేశారు.

రాజ్యసభ ఎన్నికలను గురించి యింతా యిలా అన్నారు.

"నేను ఏయిమా ఢిల్లీలో వుంటున్నాను గదా అని పార్లమెంటులో వుండి, ఆయా పనులు చక్కబెట్టుకుంటూనుం గదా అని నన్ను మా పార్టీ వారు పార్లమెంటుకు పోటీపెట్టారు. రివిజనిస్టులు అంటుకు అంగీకరించక యేమి చేశారో మీకు తెలుసు. పార్లమెంటు అంటే దొంగల కొట్టు" అక్కడ మాట్లాడం అనవసరేక యింకోపనిలేదు. మీముందు అయినా మాట్లాడం కష్టమేమోగానీ పార్లమెంటులో మాట్లాడం బహుతేలిక. పార్లమెంటులో ప్రసంగించేముందు ఒక సమ్యుడువచ్చి "బసవపున్నయ్యా! పార్లమెంటులో మాట్లాడబోతున్నారు కదా జాగ్రత్త" అని అన్నారు. కానీ నాకు లెక్కలేదు. అవలీలగా పార్లమెంటులో కొన్ని కొన్ని సమస్యలపై ప్రసంగించాను. ప్రేక్షకులకంటె పార్లమెంటు సభ్యులు నన్ను అభినందించారు.

నాకు పార్లమెంటులో మాట్లాడటం చేతనవదని విశాలాంధ్ర వ్రాసింది. ఏమిటిఅక్కడ మాట్లాడలేంది?

మేము డబ్బు పనూరుచేసి విశాలాంధ్రను నిర్మిస్తే వాళ్ళు యివుడు దానిని తాలాలు వేసుకొని, నీళ్ళు బిగించి టార్పేలో టార్పాలి వాతలు ప్రాస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రజాతంత్ర శక్తులన్నీ ఏకంకావాలని బసవపున్నయ్యఅంటూ, ఆంధ్రలో భారత కమ్యూనిస్టుపార్టీవారు బలంగా వున్నారని చెబుతున్నారు గాబట్టి వాళ్ళనుగూడా ఎన్నికలలో చేర్చుకుంటామని అన్నారు. అలా కలవని పక్షంలో వారు కాలగర్భంలో కలిసిపోతారని శాపనార్థం పెట్టారు.

నాకు 800 ఎకరాలువున్నదని మా వాళ్ళు ప్రచారం చేస్తున్నారు, నాకు 3 ఎకరాలు గూడా లేదు. ప్రజలిచ్చిన డబ్బుతో యీ తెల్ల బట్టలను వేసుకొంటున్నాను.

ఆంధ్రలో ఎన్నికలలో యెవరికి యెంత బలం వుందో తేలికజేసుకొని బస్సుందానికి రావడానికి కాబు తయారుగా వున్నారని అయన అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ వారికి చిత్తశుద్ధిగలిగి, తమ తప్పులుదిద్దుకోవలసి వచ్చినట్లైతే తమ పార్టీలోనికి అహ్వానించడానికి అభ్యంతరం లేదని అన్నారు.

పార్లమెంటు సీటు వాళ్ళకు వచ్చిందిగనుక వచ్చేసారి శాసనసభలకి జరిగే ఎన్నికలలో తమ పార్టీకి భారత కమ్యూనిస్టు పార్టీవారు తమ సీట్లను ఇచ్చి తమ నిజాయితీని రుజువు చేసుకోవాలని అన్నారు."

అంతకుముందు మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు శ్రీ బి. టి. రణదివే ప్రసాన ఉపన్యాసంచేశారు. బహిరంగసభ ప్రారంభంలో మృతవీరుల స్మారకంగా ఏర్పాటుచేసిన యీ బహిరంగ సభను గురించి, శాసన సభ్యులు మార్క్సిస్టుకమ్యూనిస్టు నాయకులు శ్రీ తమ్మిన పోతరాజు ప్రసంగించారు. సభకు బూరాశ నీలాచాలయ్య అధ్యక్షత వహించారు.

బౌద్ధ పగోడా ప్రధాన కార్యాలయం ముట్టడి

సైగాన్, జూన్ 18

ఒక దక్షిణ వియత్నాం పోలీసును చంపివేసిన బౌద్ధ యువకులు దాగివున్నారనే అనుమానంతో సైగాన్‌లోని బౌద్ధ పగోడా ప్రధాన కార్యాలయాన్ని సైగాన్ సేనలూ, పోలీసులూ నేడు చుట్టుముట్టి నిలబడ్డారు.

ప్రధాన ద్వారం ఎదురుగా చుట్టు తీగలు పాతి దానివద్ద సన్యాసులు ఒక చితిపేర్చారు. సైనికులు పగోడాలో అడుగుపెడితే ఒక ఒక బౌద్ధ సన్యాసి అ చితిపై ఆత్మహననం చేసుకోగలడని ప్రకటించారు.

పోలీసులు చంపిన యువకుల విషయమై ప్రశ్నిస్తే వారేమీ సమాధానం ఇవ్వలేదు.

పగోడా ఐయుద నిలబడివున్న పోలీసులు దానిలోంచి ఐయుదుకు వచ్చిన పిల్లగాండ్రను 40 మందిని అరెస్టుచేసి, ప్రత్యేకవాహనాలలో తీసుకుపోయారు.

బ్యారీకేడ్‌లోకి వెడుతున్న ఒకపోలీసువానిని పగోడాయందు కొంతమంది యువకులు కాల్చి చంపి, అతనివద్దనున్న రివాల్వరును తీసుకుపోయారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శన జరిగిన బౌద్ధ యువకులు కొంచుకు నేడు సైగాన్‌లో ఒక అమెరికన్ జీపును అంటించివేశారు.

నిన్న రాత్రి 13 ఏళ్ళ యువతి ఒకామె పగోడాముందు ఆత్మహననం చేసుకొంది. ప్రభుత్వ వ్యతిరేకోద్యమం ప్రారంభమైనాక ఈ మూడు వారాలలో ఇది 10 వ ఆత్మహననం.

హ్యూ నగరంలో సైగాన్ సేనలు

హ్యూ, జూన్ 18

దక్షిణవియత్నామ్ ప్రభుత్వసైన్యాలు నేడు హ్యూ నగరంలో చాలభాగాన్ని స్వాధీనపరచుకొన్నాయి. హ్యూ దక్షిణ వియత్నామ్ ఉత్తర భాగంలోని పేరుగన్న విశ్వవిద్యాలయ నగరం. బౌద్ధుల ఆందోళనకిది కేంద్రంగావుంది.

"తన గమ్యాలను అమెరికా పెడుచుదు"

అమెరికా సేనలు పంపడాన్ని సమర్థించుకొంటూ జాన్సన్

వాషింగ్టన్, జూన్ 18

అమెరికా వియత్నామ్‌లో తన గమ్యాలను అనుగుణంగా ఖచ్చితంగా నడుచుకుంటుందనీ, దానినుంచి విచలితం కాబోదనీ అధ్యక్షుడు జాన్సన్ నేడు పత్రికా విలేకరుల సభలో అన్నారు.

"మనం దురాక్రమణను ఓడించేటందుకు అక్కడకు వెళ్ళాం. ఒక కొత్తదేశం తన స్వాతంత్ర్యమును తానే నిర్ణయించుకొనేటందుకు అవకాశం కలిగించాలి.

"నా గమ్యాలను సాధించేటందుకు అమెరికను దళాలు, మిత్ర సైన్యాలను వియత్నామ్‌లో పెట్టడం అమెరికా విధానం. దాని అర్థం వాని సంఖ్యను పెంచబోవనిగాని, వాని వారంగాన్ని విస్తరించివేయనిగాని దాని అర్థంకాదు.

"అయితే అమెరికా ఎంతదూరందాకా నెమ్మదుంటో! ఆక్రమణ దాడుకి చెప్పడం తెలిపినట్లు."

వియత్నామ్‌లో అమ

అమెరికావాడుజరిపిన జేబు దొంగతనమే రూపాయివెలతగ్గింపు

కొత్తపల్లి సభలో చేనేతసంఘ నాయకులు శ్రీ పుత్సల సత్యనారాయణ వివరణ

పిఠాపురం, జూన్ 17

బ్రిటిషువాని దొంగతనం 'సుసుపపు దొంగతనం' పరె మోటుది: అమెరికావాని దొంగతనం 'జేబు దొంగతనం'పరె ఆట్టే కనపడని కొత్తరకం దోపిడీ. మన రూపాయి విలువ తగ్గింపు దీనినే వివరిస్తుంది. దీని ఫలితాన్ని అటు సామ్రాజ్యవాదులూ భారతదేశ గుత్తపెట్టుబడి దారులూ అనుకూలంగా పొందుతున్నట్లే, ఇటు భారతదేశ జాతీయ పెట్టుబడిదారులూ, ప్రజానీకమూ, అధిక ధరల రూపంలో ప్రతికూలంగా పొందుతున్నారని ప్రదేశ్ చేనేత సంఘ నాయకులు శ్రీ పుత్సల సత్యనారాయణగారు కొత్తపల్లి సభలో వివరించి తెలిపారు.

ఈ నెల 10 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురంతాలూకా వ్యవసాయకార్మిక మహాసభ కొత్తపల్లిలో జరిగిన సందర్భంగా రాత్రి బహిరంగసభ జరిగింది. దీనికి ప్రదేశ్ చేనేతసంఘ నాయకులు శ్రీ పుత్సల సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

తొలుత జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ పెద్దపాటి వెంకట్రావుగారు మాట్లాడుతూ యీ రోజున గ్రామసీమలలో కాంగ్రెసు ప్రభుత్వం ధర్నాన చిన్నరాయ రైతాంగము భూములు పోగొట్టుకొని వ్యవసాయ కార్మికులలో కలిసిపోతున్న రన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు.

"18 సంవత్సరాల పరిపాలన తరువాత గూడా కాంగ్రెసు ప్రజలకు చాలినంత తిండి పెట్టలేక పోతున్నది. పండుతున్న ప్రాంతములోను కరువే, పండని ప్రాంతములోను కరువే. దేశంలో ఆహారధాన్యాలు లేక కరువు ఏర్పడుతున్న దనుకోవడంపొరపాటు. ప్రభుత్వం జీవితావసర వస్తువుల మీద అధికంగా పన్నులు వేయడంద్వారా మరొక వైపు ప్రజలను గాలికి వదలి గుత్త వ్యాపారుల, బడా భూస్వాముల ఇష్టానిష్టాల మీద ఆధారపడుట వలన వాస్తవ జీవితావసర వస్తువులమీద విపరీతమైన పెట్టుబడులు పెట్టి బ్లాక్ మార్కెట్టును, కరువును సృష్టిస్తున్నారు. ఈ పరిస్థితిని పరిష్కరించుకోడానికి ఐక్య ప్రజా పుద్యమ మె సాధనం, ఈ రోజున పట్టణాలలో కార్మిక వర్గం పోరాడి అనేక విజయాలు సాధించారు. హైద్రాబాద్ లాంటి పట్టణంలో అనేక వస్తువులు కంట్రోలు ధరకు ప్రజలు పొందుతున్నారు. కారణం అధిక ధరకు వ్యతిరేకంగా కార్మిక వర్గం అనేక పోరాటాలు సలిపింది. అందుచేత వ్యవసాయ కార్మికులంతా సంఘటితమై పోరాడితే సాధించనిది లేదు"

తరువాతజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అల్లూరి వెంకట్రావుగారు మాట్లాడుతూ చెరువు లోతట్టు సాగు పలన పనిలేనటువంటి వారికి కొంతమంది, భుక్తిలేనటువంటివారికి కొంత భుక్తి ఏర్పడుతుందన్నారు. ఇదివరలో చెరువులోతట్టులు వ్యవసాయ కార్మికులకు ఇవ్వమని ఆందోళన చేస్తే అయితట్టుకు నష్టమొస్తుందని మనకు వ్యతిరేకంగా నిలిచిన భూస్వాములు. ఈ రోజున ప్రభుత్వ ఆర్డరును పురస్కరించుకొని తాడే కాజేయాలని చూస్తున్నారనీ, అది సాగనివ్వడానికి వీలులేదనీ తెలిపారు. వ్యవసాయ కార్మికుల జీతాలు రేటు పెరగాలని అంటే రైతాంగం తమమీద ఎలా బంధపడుతుందని ఆలోచిస్తారనీ. అది వాస్తవంగాదనీ, నేడు ఎకరం భూమి సాగుకు రు. 150 అవుతుందనీ 50 మంది హలాలు పడతారనీ తెలిపారు. అదే ఎకరానికి అమోనియా బస్తా బ్లాక్ మార్కెట్టులో కొంటే రు. 50/- అవుతుంది అవుతుందనీ, వ్యవసాయ కార్మికునకు రు. 0-8-0 అనంగా కూలి ఇస్తే, ఎకరానికి రు. 25/- లు మాత్రమే అవనను పెట్టుబడి అవుతుందని అన్నారు. వ్యవసాయావసరాలైన ఎరువులు, పండులు, ఇతర వ్యవసాయ పనిముట్లు న్యాయమైన ధరలకు సాధించి వ్యవసాయంలో అధికోత్పత్తిని పెంపొందించినప్పుడు వ్యవసాయ కార్మికునకు యిచ్చిన కూలి ప్రధానం గాదన్నారు. పైన వివరించినవన్నీ సాధించడానికి వ్యవసాయ కార్మికసంఘాల అంత, వ్యవసాయ కార్మికుల దండి రైతాంగానికి అవసరమనీ, వ్యవసాయకార్మికులకు దాలీవాలని తిండిపెట్టి అధికోత్పత్తిని సాధించడంకల్ల అన్నారు. రైతు వ్యవసాయ కార్మిక పుమ్మడివసపనులు చాలా వున్నాయనీ, అందుచేత రెండు సంఘాలు పటిష్టంగా పనిచేసినప్పుడే దేశం అభివృద్ధి అవడానికిసంపూర్ణావకాశం వుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రైతులకు వ్యతిరేకం గాదని చెప్పి ముగించారు.

తరువాత జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఇ. వేదదానం మాట్లాడుతూ, కాంగ్రెసు పరిపాలనలో అనుక్షణ కోట్లు దున్నుల నుండి ఎనిమిదిన్నర కోట్లు దున్నులకు ఆహారధాన్యాల అధికోత్పత్తి జరిగినా, 12 వేల కోట్లనుండి 18 కోట్లకు దేశ సంపద పెరిగినా, దేశంలో నిరుద్యోగం, లక్షరిదాళ్ళ మొదలగు ప్రాథమిక సమస్యలు గూడా పరిష్కరించబడక పోవడానికి కారణము ఏమిటో, యీ సంపద అంతా ఎవరి చేతులలోకిపోతున్నదో, లెక్కలతోనూ వివరించారు. ఈ లెక్కలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన కొత్తవేతన కమిటి వెల్లడించే నన్నారు.

తరువాతఅల్లూరి సీతారామరాజు తగ్గింపు పూర్వపు రూపాయి విలువ తగ్గింపు పూర్వపు రూపాయి విలువ తగ్గింపు మధ్య తేడా ఇది అని ప్రజలకు వివరిస్తూ ఇది అమెరికావాడు కొత్తరకం దోపిడీ అన్నారు. దీనిని జేబు దొంగతనంతో పోల్చవచ్చునన్నారు. రూపాయివిలువ తగ్గించడోనుటలో కృత కృత్యులయిన అమెరికన్ సామ్రాజ్యవాదులు, భారతదేశ గుత్త పెట్టుబడిదార్లు దాని తాలూకు ఫలితాన్ని అప్పుడే పొందుతున్నారనీ, అలాగే భారతదేశజాతీయ పెట్టుబడిదార్లు ప్రజానీకం దాని దుష్ఫలితాలను అప్పుడే అనుభవిస్తున్నారనీ తెలిపారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా వున్నందున, ధరలు నిలకడగా లేనందున సామ్రాజ్యవాదులకు లొంగి ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని దెక్కల ద్వారా నిరూపించారు.

అనంతరము పసలపూడి అభ్యుదయ దళంవారిచే బొబ్బిలియుద్ధం బుర్రకథ చెప్పబడినది. సభకు రహీమ్ మూడువేలమంది ప్రజలు హాజరైనారు.

తూర్పు పాక్ వరద బీభత్సం

100 మంది మృతి

70 వేలమందికి నిరాశ్రయం

ఢాకా, జూన్ 18

తూర్పుపాకిస్తాన్‌లోని తూర్పు ప్రాంతాల్లోనూ ఉత్తర ప్రాంతాల్లోనూ సంభవించిన దారుణమైన వరదల మూలంగా సంచమంది మరణించారు. దాదాపు 70 వేలమంది ప్రాణభీతితో కొండా గుట్ట పడవ పారిపోయి లోయల్లో తలదాచుకున్నారు.

పొలాలలోపున్నవరంత పూర్తిగా ధ్వంసమై పోయింది. వేలాది పశువులు మరణించాయి.

ఒక్క నిలబేజిల్లాలోనే వందమంది ప్రజలు మరణించారనీ, 150 మంది జాడ కనిపించడంలేదని వార్తాపత్రికలు ప్రచురించిన అనధికారవార్తలు తెలుపుతున్నాయి.

బ్రహ్మపుత్ర, జమునా, దాని ఉపనదులు ఉప్పొంగి పూర్వ పాకిస్తాన్‌లోని 17 జిల్లాలలో అరిటిలో 30 వేల చదరపు మైళ్ళ ప్రాంతాన్ని ముంచివెత్తాయి.

ఈ వరదలు గత వారంలో 80 లక్షల మంది నిరాశ్రయులనుచేశాయి. ఈ నదులలో వరదలు అనేకజిల్లాల్లో ఇంకా హెచ్చుకూనే వున్నవి.

తైచుంగ్‌నేటివ్-1 రైతుల మహాసభ

ఫిబ్రవరి, జూన్ 18

ఈ నెల 21 వ తేదీనుంచి యిక్కడ తైచుంగ్‌నేటివ్-1 రైతుల మహాసభ ఫిబ్రవరి దర్శకసంఘ భవనంలో జరగనున్నది.

ఈ మహాసభకు శాసనసభ్యులు శ్రీ నాదు వెంకట్రామయ్య అధ్యక్షత వహిస్తారు.

మహాసభను ఆంధ్రజ్యోతి ప్రధాన సంపాదకులు శ్రీ నాల్ల వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారు.

అదే సందర్భంలో శ్రీ గూడూరు వెంకటాచలానికి సన్మానం జరుపబడుతుంది.

ఈ కార్యక్రమాన్ని ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ ప్రభాకరరావు ప్రకటించారు.

పాకకు నిప్పు పెట్టిందిగాక మంటలోకి ఒక వృద్ధుని త్రోసి చంపిన గూండాగిరి

నల్లగొండజిల్లా పొడిచేడు గ్రామంలో గూండాల ఘోరం; సర్పంచ్ అరెస్టు

తిక్కలగిరి, జూన్ 16

నల్లకొండజిల్లా రామన్నపేట తాలూకా పొడిచేడు గ్రామంలో బాగా త్రాగిపుర్రు ఒక గుంపు. తాళ్ళూరి కోటయ్య అనే 70 సం॥ వృద్ధుని చెందిన పశువుల పాకకు జూన్ 4 వ తేదీ రాత్రివేళ నిప్పుపెట్టారు. ఆ వృద్ధుడు మేల్కొని బయటికి వచ్చిన తర్వాత మన్ను బలవంతంగా నోటిలోకి వారు త్రోసివేశారు. అతనితోపాటు రెండు చూడి ఆవులు, వ్యవసాయ పనిముట్లు, కొట్టాలతో సహా కలిసి సుమారు రెండువేల రూపాయల ఆస్తి అగ్నికి ఆహుతి అయింది. తమమాట వినని వారందరికి నష్టం కలిగించడంలో ఒక పెత్తందారీ గుంపు జరుపుతున్న ఘటనలలో ఇదొకటి.

చుట్టుపట్ల గ్రామాల ప్రజలు ఈ ఘోర దురంతాన్నిచూచి బిత్తరపోయారు. ఈ గుండా గుంపును అరెస్టు పెట్టేవారులేరా అని వివరిస్తున్నారు. ఈ సంఘటన జరిగిన తర్వాత పోలీసు సూపరింటెండెంట్ (భువనగిరి)గారు స్వయంగా ఈ కేసును పరిశీలించి 10 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. కేసు పెట్టినట్టు తెలుస్తున్నది. అరెస్టు అయిన వారిలో పోడిచేడు గ్రామ అధ్యక్షులు కూడా వున్నారు.

దీని వెనుక వున్న అసలు సూత్రధారులు రాజకీయ ప్రాబల్యం కలవారూ అయిన కొందరు వ్యక్తులు తప్పించుకున్నారని జనం అనుకుంటున్నారు. ప్రజలు దీని దౌర్జన్యములకు భయభ్రాంతులు చెందుచున్నారు.

భారత్ - హంగరీల మధ్య ఒప్పందం

ఫ్యాక్టరీ సామగ్రి దిగుమతులకై

బుడాపెస్టు, జూన్ 16

భారత దేశానికి ఫ్యాక్టరీ సామగ్రి ఎగుమతి చేసేందుకై హంగరీ, భారత దేశాల మధ్య ఒక ఒప్పందం పై సంతకాలు జరిగాయని హంగరీ యం. టి. ఐ. వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

భారత - హంగరీ ప్రతినిధుల సంభాషణ తర్వాత ఒక సంయుక్త ప్రకటనవెలువడింది.

ఈ ఒప్పందం ప్రకారంఅల్యూమినియం ఉత్పత్తిచేసే కర్మాగారాలు, ఉక్కు పైపు మిల్లుల కర్మాగారాలు, గ్యాస్‌సిలిండర్లు ఇతర సామగ్రి దిగుమతి చేయబడతాయి.

రూకవిలువ తగ్గింపు తెచ్చిపెట్టిన చిక్కు

కేంద్రప్రభుత్వానికి దక్షిణ భారత వాణిజ్యమండలితంతి

మద్రాసు, జూన్ 16

సోషలిస్టు దేశాలనుంచి రూపాయిభిక్షాలో దిగుమతి చేసుకొనే సరుకుల విషయంలో రూపాయివిలువ తగ్గింపు కొత్త చిక్కులను తెచ్చిపెట్టినదని దక్షిణ భారత వాణిజ్యమండలి కేంద్రఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపిన టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు.

సోషలిస్టు దేశాల నుంచి దిగుమతి చేసుకొనే సరుకుల విషయంలో ఇంతకుముందు కుదుర్చుకొన్న ఒప్పందాలకుమాత్రం తగ్గిన రూపాయి విలువకు వర్తింప చేస్తామని, అ ప్రకారమే సరుకులను సరఫరా చేస్తామని సోషలిస్టు దేశాలవారు పేర్కొంటున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని, నష్టపాటు చేయవలసిందిగాను ఆ టెలిగ్రామ్‌లో కోరారు.

సారవాక్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

కౌలాలంపూర్, జూన్ 17

సారవాక్ నూతన ముఖ్యమంత్రిగా రాష్ట్ర గవర్నరు సెర్ గుల్‌తబాయ్‌ను పదవీస్వీకారం చేశారు. అయితే బర్త్‌డే చేయబడిన పాత ముఖ్యమంత్రి స్టఫిన్‌కారలిన్, ఛాన్ మాత్రం తానింకా ముఖ్యమంత్రి పదవిలో వున్నట్టు చెబుతున్నారు.

కొంతమంది ఫెడరల్ మంత్రులు, ఉన్నతాధికారులు పోలీసు ఇన్‌స్పెక్టర్‌జనరల్ సారవాక్‌రాజధానిలో వున్నారు. పాత ముఖ్యమంత్రిని పదవీ పరిపణ చేయించాలని ప్రయత్నించుచున్నారు. పాత ముఖ్యమంత్రి తానింకా రాజ్యాంగ బద్ధంగా, న్యాయ సమ్మతంగా ముఖ్యమంత్రి పని వాడిస్తున్నారు. లిన్‌ఛాన్ తన మంత్రివర్గ సభ్యులతో గత వారం బర్త్‌డే చేయబడినదంతో ఈసంక్షోభం ప్రారంభమయింది.

నూతన ముఖ్యమంత్రి సారవాక్‌లో నేటి ప్రమాణస్వీకారం చేశారు.

ఈయనను మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ నియమించారు. తన బాధ్యతలు సరిగా నిర్వర్తించలేకపోవడం కారణంగా ఈ బర్త్‌డే జరిగింది.

దీనిపై అవిశ్వాసతీర్మానం టిటింగ్‌ద్వారా పార్లమెంటు చేస్తేనే తాను రాజీనామా యిస్తానని పాత ముఖ్యమంత్రి అన్నారు.

పీనంగ్ పాతకాల భవన నిర్మాణానికి జిల్లాపరిషత్ అధ్యక్షుడు గోపిందరెడ్డి మొదలు నంబిస్తానన చేశారు.

ఫ్రాన్స్ విమాన విధ్వంసక మిసిలీల ఉపసంహరణ

పారిస్, జూన్ 17

పశ్చిమజర్మనీ రైన్‌లాండ్ ప్రాంతాలలో వున్న తన రెండు స్క్వాడ్రన్ల విమాన విధ్వంసక మిసిలీలను ఉపసంహరించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఫ్రాన్స్ అట్లాంటిక్ కూటమి దేశాలకు తెలియపరచిందని ఫ్రెంచి దౌత్యవర్గాలు నేడు తెలియచేశాయి.

ఈ విషయాన్ని నాటో కూటమిలోవున్న ఫ్రెంచి ముఖ్య ప్రతినిధి డీన్, డి, వెయిన్స్నే నాటో శాశ్వత మండలి సమావేశంలో నిన్న చెప్పారని యీ వర్గాలద్వారా తెలుస్తున్నది. వారాంతపు సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

పటేల్ వాల్ కార్ట్ దూది కంపెనీలో కూలి పెంపుదల

గుంటూరు, జూన్ 16

గుంటూరులోని పటేల్ వాల్ కార్ట్ దూది కంపెనీ మేనేజిమెంటుకు కార్మిక సంఘ ప్రతినిధులకు కూలి పెంపుదల విషయంలో సంప్రతింపులు జరిగాయి ఫలితంగా వార్మికులకు రోజుకు 25 పైసలు, మేస్త్రీలకు 37 పైసలు, కూలి పెంపుదల జేయుటకు, పెంపుదలను తేది 25.4.66 నుండి (సీజను ప్రారంభం నుండి) అమలు జరుపుటకు అంగీకరించి, రెండు సంవత్సరములు అగ్రిమెంటు చేసుకోబడింది. అగ్రిమెంటుపై మేనేజిమెంటు ప్రతినిధిగా స్థానిక పీఠెంటు నాయకు, కార్మిక ప్రతినిధిగా సంఘకార్యదర్శి శ్రీ జి. వి. కృష్ణారావు సంతకాలు జేశారు.

నర్సాపురంలో సరుకుల ధరల పెరుగుదల

నర్సాపురం, జూన్ 17

పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం పట్టణములో రూపాయి విలువ తగ్గించిన తర్వాత మార్కెట్టులో కొన్ని సరుకులు అదృశ్యమయ్యాయి. ఈ దినపత్రికల పేర్కొన్న సరుకుల ధరలు హెచ్చిపోయాయి.

1. బ్యాటరీలు, బల్బులు సబ్బులు, టిరోసోల్ వగైరా వాషింగ్ వాషింగ్ పౌడరులు లేవు.
2. గ్లాస్‌గో పాలడబ్బాలు దొరుకుటలేదు.
3. వాషింగ్‌సోడా 90 కిలోలబస్తా 75 రు నుండి 90 రూపాయలు హెచ్చిపోయింది.
4. అముపడు గింజలు 70 కిలోలబస్తా 80-00 నుండి 100-00 రూపాయలు హెచ్చిపోయింది.
5. పెట్రోల్ 105లోగ్రాములు రు 18నుండి 22 లకు పెరిగింది. బస్తా 18 రు,20 లు పెరిగింది.
6. బియ్యం కంట్రోల్‌రేటు రు 49-10 పైసలు. రు 53 లు అమ్మబడుతోంది. కంట్రోలు రేటుకు సరుకు దొరకుటలేదు. రకీదులు మామూలుగా కంట్రోలు రేటుకు వ్రాసి యిస్తారు. పుష్పకోపటం బ్లాకు రేటులు, అదేమిటని అడిగితే మాచిత్త సరుకు లేదు పొమ్మంటున్నారు. గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్లకో చెబితే మౌనం సహించుతారు. కాస్త గట్టిగా అడిగితే ధాన్యం బస్తా రు. 35-00 లకు కొని కంట్రోలుధరకు ఎలాఇస్తారు అనిజవాబు.

ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిన గిడ్డంగుల్లో నిల్వచేసిన ధాన్యంకూడా యిస్తామార్కెట్టులో అమ్మే ధరకు ఏమంత తక్కువగా వుండదు. అదికూడా బస్తా రు. 53 లకే కొనుక్కుంటుంది అని తెలుస్తోంది.

దీనికి కారణం, ప్రొక్యూర్‌మెంటు నిబ్బందీ, కుట్రలు, గిడ్డంగి అద్దెలు, సరుకు తరుగుదల వగైరాలు అన్నీ వేసుకుని చూస్తే ప్రస్తుతం మార్కెట్టులో అమ్మే గట్లు ధరకే అవి కూడా గిట్టుబాటు అవుతాయట.

అమెరికా చర్యపై పాకిస్తాన్ హెచ్చరిక

లీమా, జూన్ 17

అమెరికాలో మూల్గుతున్న ప్రతి నిల్వలను వదలించుకోవడానికి జాన్సన్‌ప్రభుత్వం ఇటీవల చేసిన కానసం వర్తమాన దేశాలలో ప్రత్యుత్పత్తి ధరలను తీరని హాని కల్గించేదిగా వున్నదని పాకిస్తాన్ నేడు హెచ్చరించింది.

ఆగ్నేయ రైల్వేల సంతకాల సేకరణ

రైల్వేమెన్సు యూనియన్ కోర్కెలపై కేంద్ర కార్యవర్గ నిర్ణయం

విశాఖపట్టణం, జూన్ 17

ఆగ్నేయరైల్వేమెన్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం ఈనెల 11,12తేదీలలో యిక్కడ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎస్ సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతనుజరిగింది. 12. తేదీ సాయంత్రం రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో బహిరంగసభ జరిగింది. సభకు ప్రేక్షకులను సుబ్రహ్మణ్యం, జె. యం విక్టర్ (ఎ.ఐ.ఆర్.ఎఫ్. ఆగ్నేయ జోనల్ కార్యదర్శి), కె.కె. మూర్తి (ఆగ్నేయరైల్వేమెన్స్ యూనియన్ ఉపాధ్యక్షులు), కె.ఎస్ మూర్తి (ఆగ్నేయ రైల్వేమెన్స్ యూనియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ), పి. నరసింహం (ఆగ్నేయ రైల్వే మెన్సు యూనియన్ ఉపాధ్యక్షులు) విశాఖపట్నం హార్బర్, డాక్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. భద్రమూర్తిశర్మగార్లు మాట్లాడారు.

రూపాయి విలువ తగ్గింపు కార్మిక జీవితాన్ని తెచ్చిపెట్టగల అనర్థాలను శ్రీ భద్రమూర్తిశర్మ గారు వివరించారు. యిప్పటికేయీతీవ్రభారము, రోజుగా కొత్తగా వచ్చిన యీవాడిని తప్పు కొట్టడానికి రైల్వేకార్మికులు దేశవ్యాపితంగానే కాకుండా, స్థానికంగా పున్న యితర కార్మికులతోపాటుకలిసి కార్యాచరణలో దిగాలన్నారు. రైల్వే కార్మిక నాయకులు కమిటీ సమావేశాలలోనూ, బహిరంగ సభలలోనూ తమ ప్రసంగాలలో రైల్వే యాజమాన్యం యొక్క రిక్రూటింగు విధానం పట్ల బట్టబయలు పెద్ద మొత్తంలో సరెండర్ చేయడం యెడల, మేక్‌షిఫ్టు నియమించడం, బోనస్, గ్రెయిషార్టు తెరవడం, ఆగ్నేయ రైల్వేమెన్సుయూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సి. రాయ్ చౌధురిని సస్పెండుచేసి శిక్షిణా కార్యక్రమం రద్దుచేస్తున్నందుకు, విశాఖపట్నంలోని మారింగ్ యార్డులోని రోజువారీకైన కాజువల్ లేబర్‌కు జిల్లాకలెక్టర్ నిర్ణయించిన కూలి రేటును అమలు పరచనందుకు నిరసనించారు.

చాలా కాలంగా అపరిష్కృతంగావున్న రేటుల సత్వర పరిష్కారంకోసం, గార్డన్ రీచ్‌లో హెల్త్‌ఫీలో తలపెట్టిన రిక్రియేషన్, సామూహిక ట్రాన్స్‌ఫర్లను నిరసిస్తూ ఆగ్నేయ రైల్వేలోను అంతటా రైల్వేకార్మికులమధ్య సంతకాల సేకరణ పర్యటన కమిటీ పిలుపిచ్చింది. గార్డెన్ రీచ్‌లో ప్రత్యేకమైన కార్యక్రమానికి, కలకత్తాలోని ప్రాంతీయలో సంప్రదించి పిలుపు యివ్వడానికి ప్రధానకార్యదర్శికి అధికారమిచ్చారు.

జులై 9వ తేదీనుండి 11వ తేదీవరకు నాగపూర్‌లో జరిగే అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్‌మీటింగు సందర్భంలో యిప్పుడూ యీ జోన్‌లో తలెత్తిన కార్యక్రమం సమీక్షించబడుతుంది.

(వి. వి.)

డిసెంబర్-జూన్‌ల మధ్య రెండోపంటకు చెర్వు లోతట్టుభూమి

మంజూరు చేయాలని పిఠాపురం తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ తీర్మానం

పిఠాపురం, జూన్ 17

అధికోత్పత్తి స్కీము క్రింద డిసెంబరు జూన్‌ల మధ్య చెరువు లోతట్టు భూములను వ్యవసాయ కార్మికులకు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ తీర్మానించింది.

పిఠాపురం తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ కొత్తపల్లిలో జూన్ 10 వ తేదీన తాలూకాలో అనేక ప్రజా పుద్యమాల నిర్మాతలలో ముఖ్యులైన శ్రీ రావు జగ్గారావుగారి అధ్యక్షతను జరిగినది. మహాసభకు 11 గ్రామాలనుంచి 65 మంది ప్రతినిధులు వచ్చారు. ఆహ్వానితులుగా జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ పెద్దపాటి వెంకట్రావు, కార్యదర్శి శ్రీ ఇ. వేదదానం, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అల్లూరి వెంకట్రావు రాజు, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మొగిలి సూర్యారావుగార్లు వచ్చారు.

తాలూకా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ బసా సత్యారావు సభను ప్రారంభించారు. తరువాత శ్రీ వేదదానంగారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు బాగా వెనుకబడినవారనీ, దేశానికిస్వతంత్రం వచ్చి 20 సంవత్సరములు జరిగినా వ్యవసాయ కార్మికుల ప్రధాన సమస్య రైతు తిండి, బట్ట, యిల్లు మొదలైనవి పరిష్కరించబడలేదనీ, కూలి రేటు సమస్యపట్ల పదునం తీవ్రమైన ఆందోళన చేసినమీద దక్షణం చేసినా, అది ఈరోజున వ్యవసాయ కార్మికుడు సంపాదించుచున్న కూలి కంటే చాలా తక్కువనీ తెలియజేశారు.

తరువాత శ్రీ చిట్టాడ చిన్నగారు మాట్లాడుతూ తాలూకా చెరువు లోతట్టు సమస్యపై వచ్చిన జి. వో. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు పై. వి. కృష్ణారావుగారు కన్వీనరుగా కమిటీలో పుండి చేసిన కృషిఫలన వచ్చినదనీ, దీనిని పుపయోగించుకోవాలని తెలియజేశారు. తరువాత రావు శ్రీ రంగనాయకులు శ్రీ గంటా అప్పారావు, శ్రీ మొగిలి సూర్యారావుగార్లు వగైరాలు మాట్లాడారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం శ్రీకి 2-00 పురుషునకు 2-50 వుండాలని వాటిని సాధించుటకు దుర్భరంగావున్న గ్రామాలలో పూర్తిగాలేదు. మనుకొండలోనే కరకరలాడుగా పట్టబడినది, కొన్ని పొరుపులలో జరుగుచేసినారు. పంచాయితీ సమితి తరపున పున్న అగ్రికల్చర్ ఆఫీసులో విత్తనములు నష్టయిగూడ లేవు. అదేమిటని అడిగితే అర్థరు ఇచ్చినాము రాలేదని అంటారు. అది పట్నేలోగా విత్తనము వేయుటకు అయిపోతుంది. గడచిన సంవత్సరం జాలూకా చెర్వులన్నిటి క్రింద పరిపంటలులేవు. ఎనుకవెంటనే ఈ ప్రాంతము భూములకు పనికి వచ్చు మేలురకం విత్తనములను తెప్పించవలసివుంది. గడచిన సంవత్సరం వర్షములు లేనందున బావులలో నీరుకూడ లేదు.

తరువాత కాలువలలో మిగిలివున్న నీటితో సాగుకు వీలయిన భూములనుకూడా అధికోత్పత్తికి వినియోగించుటకుగాను హార్టికల్చరులో సాగుచు యిప్పటలనినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మూడు తరహాలు పంటలు పండించుటకు చెరువు లోతట్టు భూములను నేర్పుచు చేసుకొనుటకుగాను ఆ యా గ్రామములలో వున్నవ్యవసాయ కార్మికులు పీట్లులేకుండ కోపరేటివ్ సొసైటీలను నిర్మించుకొని, సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

తాలూకాలోచారభాస్వంకిపోరుపనీర్పర్చాలని ప్రస్తుత దరల కనుగుణంగా వ్యవసాయ కార్మిక కనీసవేతన దట్టాన్ని సవరించి కూలీ రేటు పెంచాలని శ్రీ సిరిపెడ్డి సిద్ధారావు నిరాహారదీక్షకు సమర్థిస్తూ, వ్యవధావ్యవధి పింఛన్లు సక్రమంగా ప్రతినెల అందేటట్టు చూడాలని కోరుతూ తీర్మానాలను చేశారు.

అనంతరం రావు శ్రీరంగనాయకులు అధ్యక్షులుగా, శ్రీ బసా సత్యారావు కార్యదర్శిగా, శ్రీ గుండ్ల లోవరాజు ఉపాధ్యక్షులుగా, శ్రీ కొండపాటి వీరాస్వామి సహాయ కార్యదర్శిగాను మరో 17 మందికో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

వినుకొండ తాలూకాలో వర్షాభావం

వినుకొండ, జూన్ 16

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకాలో రోహిణికార్తె రోలిన వర్షములేదు. కార్తె మొత్తంలో కొద్దిపాటి జల్లులు పడినవి, కొన్ని గ్రామాలలో పూర్తిగాలేదు. వినుకొండలోనే కరకరలాడుగా పట్టబడినది, కొన్ని పొరుపులలో జరుగుచేసినారు. పంచాయితీ సమితి తరపున పున్న అగ్రికల్చర్ ఆఫీసులో విత్తనములు నష్టయిగూడ లేవు. అదేమిటని అడిగితే అర్థరు ఇచ్చినాము రాలేదని అంటారు. అది పట్నేలోగా విత్తనము వేయుటకు అయిపోతుంది. గడచిన సంవత్సరం జాలూకా చెర్వులన్నిటి క్రింద పరిపంటలులేవు. ఎనుకవెంటనే ఈ ప్రాంతము భూములకు పనికి వచ్చు మేలురకం విత్తనములను తెప్పించవలసివుంది. గడచిన సంవత్సరం వర్షములు లేనందున బావులలో నీరుకూడ లేదు.

కాగజ్‌నగర్‌లో కిలోబియ్యం రు1-25

కాగజ్‌నగర్, జూన్ 17

ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్ కాగజ్‌నగర్‌లో గత వారం రోజులనుంచి రుకాణాలలో బియ్యం దొరకక వీరబి బజారులో కిలో బియ్యం రూ. 1-25 పైసలకు కొనలేక రెట్టాడనికి దొర్కాడని బి.ర తరగులు పాలేలు, మధ్య మేనరగతి ప్రజానీకం దాదాపు పస్తులు పడుచున్నారు. దీనికి తోడుగా కిరసనాయిలు ధరు కూడా సీసా 0-62 పైసల నుండి 0-87 పైసల వరకు అమ్ముచున్నారు.

కావున ప్రభుత్వంవారు కాగజ్‌నగర్ ప్రజల ఈ అవస్థలను గమనించి వెంటనే తగినంత బియ్యం, కిరసనాయిల్‌ను సప్లయి చేయాల్సి వుంటుంది.

విజయనగరంలో యిద్దరు బియ్యం వర్తకుల అరెస్టు

విజయనగరం, జూన్ 18

విజయనగరం పూలబజారులో బియ్యం అమ్మే వర్తకులు శ్రీ కొప్పు అప్పారావు కొట్లో పనిచేసేంద్రోతు పందుపల్లి సీతారాం కిలో 1-35 పైసలకు, శ్రీ మురమాల కొండయ్య కిలో 1-32 పైసలకు బియ్యం అమ్మిన నేరానికి గాను అరెస్టు అయ్యారు. వారిని విశాఖపట్నం జిల్లా స్పెషల్ ఇంజెలిజెన్స్ యూనిట్ సర్కిల్‌యిన్‌స్పెక్టరు శ్రీ సి. హెచ్. సోమేశ్వరరావు, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రామరాజు వీరి నిబ్బంది కలిసి 14 వ తేదీన అత్యవసర చట్టం క్రింద అరెస్టు చేసినారు.

ఈ నిబ్బంది ఇంతవరకు విజయనగరంలో అనేక మంది వర్తకులను ఇదేనెపానికి అరెస్టు చేసి కేసులు రిజిస్టరు చేసింది. కాని ఇంతవరకు ఒక్కరిపైనకోర్టులో కేసులుమాత్రం పెట్టలేదు. దీనికికారణం, జిల్లాసివిల్ సప్లయి శాఖాధికారులుంది బియ్యానికి ధర నిర్ణయం ఆదేశాలు రానందుననే జరుగలేదని తెలుస్తున్నయున్నది. దీనివలన యీ శాఖ చేసేపని అంతా ఒక పొట్టుగావున్నది. కాని ఫలితం లేదు. ఈ శాఖ క్రింద ఖర్చుచేసే డబ్బు నిరుపయోగంగానే వుంది. ఈ శాఖను ఎందుకు చేసినట్లు? సుమారు 5 నెలలక్రితం పెట్టిన కేసులుమాత్రం పైకారణం వల్లనే కోర్టుకువెళ్ళలేదని తెలుస్తూయున్నది. (వి. వి.)

శ్రీ జాక

రేడియో

మంగళవారం—జూన్ 21
శక 1888 ★ జ్యేష్ఠ 31

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, భక్తి రంజని; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తి ముక్తావళి; 6-50 వాద్య సంగీతం; 7-00 తె. వా: 7-15 వి. వలె; 7-45 సంగీత శకలం (జూనియర్లకు); 8-00 అం.వా: 8-15 హిం. వా: 8-30 తె. సీతారామయ్య; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 పనివాళ్ళ శ్రేయ కార్యక్రమం; 1-30 అం. వా: 1-40 హిం. వా; 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-45 పురాణ కాలక్షేపం; 6-00 అం. వా: 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 హైదా. వా: 7-45 చిత్ర తరంగిణి; 8-00 ఉభయకుశలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-45 విరామసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లం; 9-30 మార్కండేయ పరిశోధనము; 10-30 అం. వా: 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం. కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 స్వరవల్లరి; 7-00 తె. వా: 7-15 వి. వలె; 7-45 సుగంధసంగీత; 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 వి. వలె: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 వి. రిలే; 1-30 అం. వా: 1-40 చిత్రపరీక్ష; 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా: 2-20 జ్యోత్స్నాభోలే; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 వి. వలె; 6-00 అం. వా: 6-05 ప్రాం. వా- (ఉర్దూ) (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 రేడియో వార్తావాహిని; 7-45 చంద్రమండల విశేషాల ప్రసంగం; 7-55 విరామ సంగీతం; 8-00 మీడుకోరిన పాటలు; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-40 వాద్య సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 వి. వలె; 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - జనగణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-35 వరకు శనివారములు మాత్రము

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

39.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హైద్రా. ఎ. వలె; 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రా. ఎ. వలె: 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హైద్రా. ఎ. వలె; 2-10 గానుడు; 2-20 హైద్రా. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హైద్రా. ఎ. వలె; 7-00 తె. వా: 7-15 హైద్రా. ఎ. వలె; 9-15 ఆంగ్లం; 9-30 హైద్రా. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసారసమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళగానం; 7-00 తె.వా:(193.5మీటర్లపైగూడా:) 7-15 మెలిత్రై: 7-30 సంగీతామృతం; 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ తెయిదిగళ్; 1-00 పాశ్చాత్య సంగీతం: 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా. 2-00 ప్రసార సమాప్తి.

(5-30నుండి6-40వరకు 60.98 మీ.పైగూడా)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా: 6-05 ప్రాంతీయ తెయిదిగళ్; (193.5 మీటర్లపైగూడా) 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6-40 పిల్లా యుగళగీ: 7-00 తె. వా: 7-15 ప్రభుత్వము-వ్యక్తి మహాత్మా గాంధీ దృక్పథములో - ప్రసంగం; 7-30 గీతమాలిక; 8-00 సి.ఎస్. రాజలక్ష్మి; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-40 విరామసంగీతం: 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లం; 9-30 పాశ్చాత్య సంగీతం: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

అలిండియా రేడియో ఫెడరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (మాదన తరగతి సుచిలేఖల్పం) ద్రాంధ్ర సభ్యులు స్థానిక యింజనీరింగ్ మెంబర్ పైజు శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరుగుచున్న శ్రీ ఇ. ఉపేంద్రనాథ్ హైదరాబాదు ఘటించారు.

కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు :

మేనేజిమెంటు మోసపైఖరి కారణంగా జరుగుతున్న సమ్మెకు సర్వుల సమర్థన

సమ్మె ప్రారంభానికి ముందు జరిగిన బహిరంగ సభల్లో వక్తల ప్రసంగాలు

మచిలీపట్నం, జూన్ 19

ఇచ్చిన హామీలకు భిన్నంగా మేనేజిమెంటు అవలంబిస్తున్న అక్రమ చర్యలను నిరసిస్తూ శాసనమండలి సభ్యుడు శ్రీ బొజ్జా అచినాయణరావు, సమితి అధ్యక్షులు శ్రీ జె. నాగిరెడ్డి, తదితర పెద్దలు, కాంగ్రెసు, కమ్యూనిస్టు నాయకులు ఐక్యకార్యాచరణ కమిటీ సభ్యులు పాల్గొన్న బహిరంగసభలు ఈనెల 12, 13 తేదీలలో జరిగాయి. ప్రభుత్వం జోక్యం కల్గించుకొని పనివారి కోర్కెలను పరిష్కరించాలని వక్తలందరూ కోరారు. ఈ సభలు ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన జరిగాయి.

ఈ బహిరంగసభలకు సమితి అధ్యక్షులు శ్రీ జె. నాగిరెడ్డి, శాసనమండలి సభ్యులు శ్రీ బొజ్జా అచినాయణరావుగార్లు అధ్యక్షత వహించారు. ఈ సభల్లో మొదట ఐక్య కార్యాచరణకమిటీ కన్వీనరు శ్రీ ఎం, అప్పిరెడ్డి మాట్లాడుతూ 1953 నుండి ఫ్యాక్టరీ ఉత్పత్తిని ప్రారంభించినప్పటికి, 1160నుండి వేజ్ బోర్డు నిర్ధారణలు అమలుపరచవలసి వున్నా, దేశంలోని అన్ని సిమెంటుఫ్యాక్టరీలు ఇచ్చినవి అమలుపరుస్తున్నా, ఈ ఒక్క ఫ్యాక్టరీలో మాత్రం యింతవరకు అమలుపరచుటలేదన్నారు. గత్యంతరంలేక మరలా (ఈ నెల 10 వ తేదీనుండి) సమ్మెనిర్వహణం తీసుకొని ఐక్య కార్యాచరణ కమిటీని ఎన్నుకొని పనిచేస్తున్నామన్నారు.

తరువాత ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు శ్రీ వల్లా వెంకట్రామయ్య, మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వేమా రామసుబ్బయ్యగారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కార్మికుల శ్రమశక్తిని దోచుకొని లక్షల రూపాయలను గడించుకూడా కడుకు కార్మికులు తమ కోర్కెల సాధనకై ఐక్యమై నిరాహారదీక్షను, సమ్మెను గత నెలలో సాగించినారనీ, సమ్మెను విరమించి పనిలో చేరితే వెంటనే అన్ని కోర్కెలను పరిష్కరించుతానని అప్పుడు మేనేజిమెంటు యిచ్చిన హామీని కాలదన్ని ఏవిధంగా ఆక్రమాలకు పూనుకొంటున్నదీ పోదాహరణంగా వివరించారు. ఈనాడు మరలా జరుపనున్న సమ్మె పోరాటానికి ప్రభుత్వము, అధికార, అనధికార పెద్దల అండ కూడా వున్నదన్నారు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణం లాంటి అత్యవసర పనులు సిమెంటు కొరతవలన ఆగిపోకుండా వుండాలని, దేశభక్తిని చాటుకొనే మేనేజిమెంటు యొక్క, ప్రభుత్వ, పెద్దల హామీపై సమ్మె ఆపాలని విరమించామనీ, కాని మేనేజిమెంటు అక్రమ చర్యలకు పూనుకొన్నందున మరలా సమ్మె చేయవలసిన పరిస్థితి తమపై నెట్టబడిందన్నారు.

తర్వాత మాచర్ల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జె. నాగిరెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ ప్రసన్నాంజనేయులుగార్లు కూడ ఉపన్యసించారు.

పదిసంవత్సరాలు దాటినా ఎందుకు పెర్మనెంటు చెయ్యరు?

శాసనమండలి సభ్యులు శ్రీ బొజ్జా అచినాయణరావుగారు ఈ విధంగా ఉపన్యసించారు: "నేను మాచర్లవారినే నా కాంగ్రెస్ మిత్రులు కార్మికుల కష్టాలను గురించి నాకు చెప్పారు. మీ కోర్కెలు చాలా సమంజసమైనవి. మూడింట రెండు వంతులమంది కార్మికులను 10 సంలు గడచినా ఎందుకు పర్మనెంటు చేయరు? ఈఅక్రమ డిస్మిసులు సస్పెన్షన్లు ఏమిటి? ఉత్పత్తిలో చేరారని ప్రభుత్వంవారు ఉచితంగా లొమ్మిచ్చి లక్షల రూపాయలు ఇస్తే, ఉత్పత్తిలో ప్రధాన భాగస్వాములైన కార్మికులకు చిరిగినవస్త్రాలూకూడా యివ్వకుండా వుండడమేమిటి? లాభాలు వస్తున్నప్పుడు కూడా కార్మికులకు కనీస వేతనాలు బోనస్ ఎందుకుచెల్లించరు? పైగా పెద్దలందరి సమక్షంలో ఒప్పుకున్నదాన్ని కూడా బాగ్దాదనభంగంచేస్తారా? నష్టపరిహారం కింద నాలుగు లక్షలు వసూలు చేస్తారట. అవి రూపాయలా, లేక మరి ఏవైనానా? అంతకన్నా మీకు వుండే మీరే ఫ్యాక్టరీ కట్టుకోండి? కూలిపని యెందుకు చేస్తారు? ఫ్యాక్టరీ మూసివేస్తానని బెదిరించుచున్నారట. మూసివేయడం వీరి యిష్టమేనా? బస్సులను జాతీయం చేసినట్లు యీ ఫ్యాక్టరీని కూడా జాతీయం చేస్తాం. అప్పుడు ఏమి చేస్తారు వీరు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం వేరుతో మీ హక్కులు కాదనడం ఏ మాత్రం న్యాయంకాదు. కాకపోతే వచ్చే సంవత్సరం పూర్తి అవుతుంది. ఎమీకరవాలేదు. మీ హక్కులు యివ్వాల్సిందే. అంత వరదాకా అవసరమైతే సమ్మె చేయాల్సిందే. మీ పోరాటంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, స్వతంత్ర అని పార్టీలు అవసరంలేదు. ఇప్పటిలాగానే అందరూ కలిసి పనిచేయండి. ఇంకా సమ్మెకు 2, 3 రోజులు వ్యవధి వున్నది. ఈ లోపల పరిష్కారం జరిగితే మంచిదే. నేను హైద్రాబాదు వెళ్ళి ముఖ్యమంత్రికి చెబుతాను. వచ్చే శాసన మండలి సమావేశంలో మాట్లాడుతాను. సహచర సభ్యులకు కూడా చెప్పి మీ కోర్కెలు పరిష్కరించేట్లు చేస్తాను. మేనేజిమెంటువారు వ్యక్తిగతంగా చూచే ఆశలకు ఎవరైనా ఆశపడితే మాతో చెప్పండి. నేను, నా మిత్రులు వాండ్లతో మాట్లాడుతాం సమ్మెను గతంలో వలె శాంతియుతంగా జరపండి. మా పూర్తి అండదండలు మీకు వుంటాయి.

తర్వాత ఐక్యకార్యాచరణ కమిటీసభ్యులు శ్రీ లింగా వీరయ్య మొదటి సమ్మె, ప్రస్తుత సమ్మెల పూర్వాపరాలను తెలిపారు.

కేరళ విద్యార్థులపై కేసుల రద్దుకు ఆందోళన

యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

కొట్టాయం, జూన్ 17

కేరళలో కొద్ది మాసాల క్రితం జరిగిన ఆహార ఉద్యమం సందర్భంగా విద్యార్థులపై మోపబడిన కేసు లన్నింటినీ ప్రభుత్వం గనుక ఉపసంహరించకపోతే, కేసుల ఉపసంహరణకు విద్యార్థులు రాష్ట్రవ్యాప్త ఆందోళనను సాగిస్తారని కేరళ స్టూడెంట్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉన్నందంది నే దీక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

శాంతియుత ప్రయత్నాలన్నీ విఫలమైన కారణంగా ఆందోళన వైపుకు చేపట్టక తప్పదు లేదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

భవిష్యత్తు కార్యాచరణను చర్చించే నిమిత్తం ఈనెల 19 న ఎర్నాకుళంలో వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధుల సమావేశం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

ఆళ్ళగడ్డ స్త్రీల హైస్కూల్లో కొత్తగా 10 వ తరగతి

ఆళ్ళగడ్డ, జూన్ 16

1965 లో ఆళ్ళగడ్డ స్త్రీల ఉన్నత పాఠశాల కమిటీ రాదాపు 10 రోజులు విరాళాలు సేకరించి నాలుగువేలు జిల్లాపరిషత్ నిధికి వెయ్యి రూపాయలు నిధిగోసు నిర్మాణమునకు ఖర్చు చేశాయి. ఈ సంవత్సరము 620 బాలురులు చేసిన జిల్లా పరిషత్తునిధికి జమకట్టారు. 13-6-66 నుండి కొత్తగా 10 వ తరగతి ప్రారంభించారు.

బస్తరు ఘటనలపై పాండే కమిషన్ చే విచారణ ప్రారంభం

జగదల్‌పూర్, జూన్ 15

మార్చి 26వ తేదీ మధ్యాహ్నం జగదల్‌పూర్‌లోని మాజీ బస్తర్‌రాజు శ్రీ ప్రవీణ్‌చంద్ర భంజదేవ్ భవనంలోకి ప్రవేశించగానే తన డ్రాయింగురూములోనే రక్తపు మడుగులో ఆయన చచ్చి పడివున్నారని ఆయన పక్కనే ఒక చిట్టు కూడా పడివుందనీ, రాయపూర్ డివిజన్ కమిషనర్ శ్రీ వీరభద్ర సింగ్ పాండే కమిషన్ ముందు చెప్పారు.

మార్చి 23, 24 తేదీలలో జగదల్‌పూర్‌లో జరిగిన ఘటనలపైన, పోలీసు కాల్పులపైన మాజీ మహారాజా, 11 మంది ఆదివాసీప్రజల మరణాలపై పాండే కమిషన్ విచారణ జరుపుతోంది. ముందు వసారా వద్దనుండి భంజదేవ్ మృతకళేబరంపడివున్న డ్రాయింగు గది మధ్యలోని పరదాదాకకు ఒక పెద్ద కప్పుదార పుండడాన్ని తానుకూడా చూశానని వీరభద్రసింగ్ చెప్పారు.

రాజభవనంలో అదివాసి ప్రజల మృతకళేబరాలు ఎనిమిదింటిని తానుకూడా చూసినట్లు ఆయన చెప్పారు. తర్వాత రాజభవనంలోని విసిట ప్రాంతాన్లో మరో నలుగురు ఆదివాసి ప్రజల మృతకళేబరాలు కనిపించాయని కూడా చెప్పారు.

"ప్రవీణచంద్రభంజ్‌దేవ్‌ని గురించి ఏమీ ముందుగా చెప్పలేమనీ, ఆయన నొక విచిత్రమైనవ్యక్తి అనీ నేను ప్రారంభమైన కమిషన్ మొదటి విచారణలో కమిషనర్ వీరభద్ర సింగ్ చెప్పాడు.

1947 లో ప్రవీణచంద్రభంజ్‌దేవ్ బస్తరు సంస్థానానికి రాజుగా నియమింపబడ్డారనీ, మధ్యప్రదేశ్‌లో బస్తరును కలిపివేశాక 1953 లో కోర్టు ఆఫ్ వార్డ్సు స్వాధీనం చేయబడ్డారనీ తెలియజేశారు. తన బిజాపూర్ తహసీలు పర్యటనను ముగించుకొని మార్చి 25 వ తేదీ రాత్రి గం. 9-30 లకు జగదల్‌పూర్ చేరుకోగానే, రాజభవనంలో కాల్పులు జరిగినట్లు తనకు తెలియజేశారనీ ఆయన చెప్పారు. తాను వెంటనే కంట్రోల్‌రూముకు వెళ్ళి కలక్టరుతోను, పోలీసు డి.ఐ.జి. తోను పోనులో మాట్లాడిన పిమ్మట, భవనంలోవున్న అదివాసి ప్రజలను బయటకువచ్చి వేయవలసిందిగా లౌడ్‌స్పీకర్‌లో విజ్ఞప్తి చేశానని చెప్పాడు. సుమారు 200 మంది అదివాసి ప్రజలు రాజభవనం నుండి బయటకు వచ్చారని చెప్పారు.

ప్రవీణచంద్రభంజదేవ్ అంత్యక్రియలకు ఏర్పాట్లుచేసి, అక్కడ శాంతి, భద్రతలు నెలకొల్పుటకు అవసరమైన ముందుజాగ్రత్తలు తీసుకొని, తనకు పరిస్థితులు కుదుటపడ్డాయనే సంతృప్తి కలిగినపిమ్మట, మార్చి 27వ తేదీన తాను రాయపూర్ వెళ్ళినట్లు తెలియజేశారు, ఏదో ప్రమాదం సంభవిస్తుందని జిల్లాలో భయంవ్యాపించిందనికూడా ఆయనచెప్పారు.

బిలియార్డు గదిలో బయటపడ్డ కళేబరాలున్నాయన్న విషయం యావర్థం కాదనీ ఆయన చెప్పారు. అక్కడ ఒక్క మృతకళేబరంమాత్రమే వుందని చెప్పారు.

మార్చి 25 న రాజభవనంలోకి వచ్చినంతే, తనను లోపలికి రావివ్వలేదని భంజదేవ్ భార్య శ్రీమతి సుభద్రాదేవి తనకు రిపోర్టు చెయ్యలేదని చెప్పారు.

మార్చి 25 న రాత్రి రాజభవనం నుండి తిరిగి వచ్చినాక, భోపాల్‌లో ప్రధాన కార్యదర్శి శ్రీ నాథ్‌జీతో కలుసుకోనడానికి తాను ప్రయత్నం చెయ్యలేదని జనసంఘ ప్రతినిధి పారకణ సంఘ ప్రతినిధి శ్రీ ఎం. హెచ్. మున్షీ ప్రశ్నించగా చెప్పారు. భంజదేవ్‌ను రాజభవనం నుండి బయటకు నచ్చినేయ వలసినదని చెప్పడం సుప్రీంకోర్టు హౌస్‌లో నిర్బంధించి, తర్వాత రాయపూరు పంపడమనీ, తనకు ప్రధాన కార్యదర్శి కబురు ద్వారా తెలియజేశారనీ సింగ్ చెప్పారు.

భద్రతా సంఘంలో వీటో అధికారం

రద్దుచేయాలని అల్జీరియా విదేశాంగమంత్రి వాదన

అల్జీర్స్, జూన్ 17

ఐరాస భద్రతా సంఘంలోవున్న ఐదు గురు శాశ్వత సభ్యదేశాల వీటో అధికారాన్ని రద్దుచేయాలని అల్జీరియా విదేశాంగమంత్రి అబ్దుల్‌అజీజ్ బౌతెఫ్లికా నేడిక్కడన్నారు.

24 దేశాలతో యేర్పడిన వలస నిర్మూలన కమిటీ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన యిలా అన్నారు. ఈ సమావేశం నాలుగువారాలపాటు జరుగుతుంది. పోర్చుగీస్, ఆఫ్రికాలోని స్పెయిన్ వలస యిచ్చిన పిటిషన్లను యీ కమిటీ పరిశీలిస్తుంది. ఐ. రా. స.లో చైనాకు సభ్యత్వం యివ్వాలని బౌతెఫ్లికా స్పష్టపరిచేశారు.

ఉక్కు కార్మికుల జాతీయ యూనియన్

ఐ. యన్. టి. యు. సి. నాయకుని సూచన

జెమ్‌షెడ్‌పూర్, జూన్ 13

ఐ. యన్. టి. యు. సి. అధ్యక్షులు ఉక్కు పారిశ్రామిక కార్మికుల జాతీయ యూనియన్ యేర్పాటుచేసి, ఆ పరిశ్రమలోని కార్మికులంతా ఆ సంఘంలో చేరాలి అని ఇండియన్ నేషనల్ ఐరన్ అండ్ స్టీల్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. జి. గోపాలన్ నేడిక్కడ సూచించారు.

బిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా, జంషెడ్‌పూర్, మొదలైన కేంద్రాల్లోని ఐ. యన్. టి. యు. సి యూనియన్ల ప్రతినిధుల సభలో ఆయన ప్రసంగించారు.

ఐ. రా. స. జూన్ 17

ఐ. రా. స. లో గయానాకు సభ్యత్వం యిచ్చి 119 వ సభ్యురాలుగా చేర్చుకోవాలని సిఫార్సు చేస్తూ భద్రతా సంఘంలోని కాపు న్సిల్లు, దక్షిణ అమెరికాసభ్యులుబక ముసాయిదాను సమర్పించారు.

ఈ విషయంలో మెరుగైన అభ్యంతరం రాకపోతే, యీ విషయాన్ని భద్రతాసంఘం వచ్చే సంగళవారం సమావేశమై చర్చించుతుంది.

గత 25 న బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యం వచ్చిన విషయం పాఠకులకు విదితమే.

రిపోర్టు చెయ్యలేదని చెప్పారు.

మార్చి 25 న రాత్రి రాజభవనం నుండి తిరిగి వచ్చినాక, భోపాల్‌లో ప్రధాన కార్యదర్శి శ్రీ నాథ్‌జీతో కలుసుకోనడానికి తాను ప్రయత్నం చెయ్యలేదని జనసంఘ ప్రతినిధి పారకణ సంఘ ప్రతినిధి శ్రీ ఎం. హెచ్. మున్షీ ప్రశ్నించగా చెప్పారు. భంజదేవ్‌ను రాజభవనం నుండి బయటకు నచ్చినేయ వలసినదని చెప్పడం సుప్రీంకోర్టు హౌస్‌లో నిర్బంధించి, తర్వాత రాయపూరు పంపడమనీ, తనకు ప్రధాన కార్యదర్శి కబురు ద్వారా తెలియజేశారనీ సింగ్ చెప్పారు.

ఓవర్సీర్ల పదవుల రద్దు; ఎస్టిమేట్ల మంజూరులో ఏర్పడిన యిబ్బందులు

మహాశయా,

ఇటీవల పంచాయతీ రాజ్య పరిపాలనలో అరవసరముగా ప్రభుత్వము, దీనికి, మాటికి జోక్యము కలుగ జేసుటంతా తుఘ్లక్‌పాలనా పారముగా జి. ఓ. లు మారుతున్నవనిన అవినీతికి దారితీసే అవకాశాలను సృష్టిస్తున్నాయి. ఉదాహరణకు, ఇటీవల పంచాయతీ రాజ్య పరిపాలనలో ప్రభుత్వము చేస్తున్న నిర్ణయాలు గమనిస్తే, ఎలాంటి వారికైనా ఆశ్చర్యము కలుగక మానదు.

ఇదివరలో పంచాయతీ సమితులలో, ఓవరు సీయర్లు, సూపరువైజర్లు వుండేవారు. ఐదువేల రూపాయలదాకా ఓవరు సీయరు ఎస్టిమేటు తయారు చెయ్యడము, ఓవరు సీయరు వేసిన ఎస్టిమేటును, సూపరువైజరు తనిఖీ చేసి, సాంకేతికంగా మంజూరు చెయ్యడము జరిగేది. అలాగే ఓవరుసీయరు మెజరు వేసిన దానిని, సూపరువైజరు చెక్‌మెజరు చేస్తుండేవారు. ఓవరుసీయరుపైన సూపర్ వైజర్ల అజమాయిషీ వుండున్నందున ప్రతి చిన్నపనికి ఓవరు సీయర్లు, సూపరువైజర్లు, దాదాపుగా వుండున్నయెడల ఎస్టిమేట్లు వేయడములోనూ, మెజరుమెంట్లు చెయ్యడములోనూ, పొరపాట్లుకాని, అన్యాయాలు కాని జరిగే అవకాశాలు బహుతక్కువగా వుండేవి.

ఇటీవల ప్రభుత్వము తొందరపడి ఓవరు సీయర్ల పదవులను రద్దుపరచి, ఓవరుసీయర్లుగా పనిచేస్తున్నవారికి ప్రమోషనుపై సూపరువైజర్లపదవులనుయిచ్చి మునుపు ఓవరుసీయర్లు చేస్తున్న పనినే అప్పగించింది. అంటే మునుపు ఓవరు సీయర్లు వేసిన ఎస్టిమేట్లుకాని, మెజరుమెంట్లుకాని, సూపర్‌వైజర్ల సాంకేతిక మంజూరు, చెక్‌మెజరు కావలసి వస్తుందేగో, అదివిధముగా ఓవరుసీయర్ల పుద్యోగాలు రద్దుపరచిన తరువాత, సూపరువైజరు వేసిన ప్రతిదిన్న ఎస్టిమేటుకు జిల్లా పరిషత్ ఆసిస్టెంటు ఇంజనీయరు సాంకేతిక మంజూరు చెయ్యాలని, ప్రతిదినిని ఎ. ఇ. చెక్‌మెజరు చెయ్యాలని క్రొత్త పద్ధతి ఇటీవలే పెట్టినారు.

ఈ విధంగా ప్రతిదిన్న పనికి అసిస్టెంటు ఇంజనీయరు అనుమతి కావాల్సిన పరిస్థితులు ఏర్పడినందున, పంచాయితీలోనూ, సమితులలోనూ, సకాలమున పనులు జరిగే అవకాశాలు ఏమాత్రము లేనందున, పనులన్నీ స్థంభించి పోయాయి. ఈ పరిస్థితిని ప్రభుత్వము గమనించి, రెండు వేల రూపాయలువరకా ఎస్టిమేటు వెయ్యడము, మెజరు, చెక్ మెజరు, సూపరువైజరు ఒక్కరే చేయకవచ్చని, అధికారమంతా సూపరువైజర్లుఒక్కరికే ఇస్తూ, పుస్తకములు పంపినారు. ప్రభుత్వము చేసిన ఈ నిర్ణయము ఎంత అవినీతికి దారితీస్తుందో ఆలోచించ ప్రార్థన. రెండువేల రూపాయలు వరకు అధికారమంతా ఒకే వ్యక్తి చేతిలో వుంటుంది. కాబట్టి, అతను తన ఇష్టానుసారముగా ఎస్టిమేట్లు వెయ్యవచ్చు, మెజరు చెయ్యవచ్చు. ఈ పద్ధతి ఏవిధముగా ఆలోచించినా సమర్థనీయమైనది కాదు. ఈ పద్ధతివల్ల ఎంతటి అనర్థాలకైనా దారితీసే అవకాశాలు వున్నవి.

ప్రస్తుత పంచాయితీరాజ్య పరిపాలనలో, అత్యవసరమైన పనులకు, స్వతహాగా, ఐదు రూపాయలైనా ఖర్చుచేసే అధికారం సర్పంచులకు లేదు. సర్పంచులైనా లేని విశ్వాసం ప్రదర్శించి ఒకేసారి సూపరువైజర్లపై ఎలా కలిగింది? 2 వేల రూపాయలదాకా ఎస్టిమేటు మెజరు, చెక్ మేజరు, ఒక వ్యక్తి నియమము. ఎంతటి అనర్థాలకు దారితీస్తుందో తీవ్రముగా ఆలోచించాల్సిన విషయము. ఇప్పటికైనా ప్రభుత్వము ఈ విషయమును వెంటనే గమనించి సూపరువైజర్ల ఒక్కరికే బాధ్యతంతా అప్పగించకుండా, ఎన్నోసిబ్బంగా వుండున్న ఓవరుసీయర్ల పదవులను తిరిగి స్థపించి, పంచాయితీ రాజ్యపరిపాలనలో విపర్యయ కావలేకుండా చేయుమరని ఆశిస్తున్నాను.

ఇట్లు
యల్. వి. సుబ్బారెడ్డి
సర్పంచు గ్రామ పంచాయితి, కణేకల్లు

బంచరు యల్. ఐ. సి. డివిజనల్ కార్యాలయం తరలింపు అసమంజసం

మహాశయా,

జీవిత భీమా కార్పొరేషను ఏర్పడకముందు ఇందులో మూడు భీమా కంపెనీల ప్రధాన కార్యస్థానాలు వుండేవి. ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద మూడు జీవిత భీమా కంపెనీల హెడ్ ఆఫీసులున్న పట్టణం ఇది ఒక్కటే. ఇందను నడిగడ్డమీదనుండే ఆరోజుల్లో ఆంధ్ర దేశంలో, జీవిత భీమా వ్యాపార ప్రచారం ముమ్మరంగా సాగింది. యల్. ఐ. సి. ఏర్పడకముందు, యీనాడు కూడ పట్టాదార్లకు ఇక్కడ నుండి చక్కటి సర్వీసు జరుగుతూ వుంది. మూడన వ్యాపార నేకరణ విషయంలో నేమి, పట్టాదార్లకు సేవచేయడంలో నేమి, భారత దేశంలోని ఉత్తమ శ్రేణికి చెందిన డివిజనుల స్థాయికి ఛేరుకుంది. ఇక్కడ డివిజనల్ ఆఫీసు వసతి కోసం పూర్వపు కంపెనీల తాలూకువి అయిదు భవనాలు, ఖాళీ స్థలముకూడ వున్నవి. యల్. ఐ. సి. ఏర్పడిన తర్వాత ఇంకా ఎక్కువ ఆఫీసు వసతికోసం, కొన్ని లక్షల రూపాయల వ్యయంతో నూతన కట్టడాల నిర్మాణం జరిగింది. ఇంకా నూతన భవనాలు కట్టే పక్షములో, అందుకు సరిపోయే స్థలము కూడా వుంది.

భారతదేశంలో అనేకచోట్ల మారు మూల ప్రదేశాలలో (మచిలీపట్నంలో సరి సమాన ప్రాముఖ్యం లేని ప్రదేశాల్లో) కూడ డివిజనల్ కార్యాలయాలుండగా, ఇక్కడ నుండి డివిజనల్ కార్యాలయం తరలించాలనే వుద్దేశము, యల్. ఐ. సి. అధికారులకు ఎందుకు ఏర్పడిందో అర్థంకావడలేదు. యల్. ఐ. సి. ప్రధాన లక్ష్యం వికేంద్రీకరణ, ముమ్మరము పట్టాదార్లకు అప్పుడు ఇవ్వడం, క్లెయిముల పరిష్కారం తదితర పనులన్నీ బ్రాంచి, సబ్ ఆఫీసులలో జరుగవలసి వుంటుంది. అటువంటప్పుడు డివిజనల్ కార్యాలయం ఏ మామూలూవున్న పట్టాదారుకు దీనివల్ల వచ్చే ఇబ్బందికూడా ఏమీ లేదు. కనుక ఇటువంటి పరిస్థితులలో, డివిజనల్ కార్యాలయం బందరు నుండి తరలింపు సమంజసం కాదు. ఇక్కడకు అప్పుడప్పుడు వచ్చిపోయే కొంతమంది ఆఫీసర్ల సౌకర్యంకోసం ఇలా మార్పు చేయవలదారనే వార్తలు వినవస్తున్నాయి. ఇదే నిజమయితే ఇంతకంటేహాస్యమైన విషయం లేదు. ఇక్కడనున్నప్రధాన ఆఫీసర్లలో ఎక్కువమంది అంధ్రేతరులే రావడం, వారు బందరుపై చిన్నచూపు చూసి నిరాసక్తి చేయకపోవడం ఇందుకు ఒక బలమైన కారణంగా కనిపిస్తూవుంది. ఆఫీసర్ల సౌకర్యమే ప్రధాన కారణమయితే, యల్. ఐ. సి. డివిజనల్ కార్యాలయం వున్న ప్రతిచోట యల్. ఐ. సి. ఒక చిన్న "రెస్టు హౌసు" నిర్మాణం జరుపకోవచ్చు. జోనల్ సభలూ సంబ్ సభ్యులతో కూడ ఎక్కువ మంది ఆంధ్రులు లేకపోవడంవలన ఇందుకు సరియైన న్యాయం జరగటంలేదు. (ఈ సంఘంలోవున్న ఒకే ఒక ఆంధ్రుడు కూడ పదవీరీత్యా స్థిరమైన వ్యక్తి.)

డివిజనల్ కార్యాలయాన్ని ఏరోకచోటకు తరలించి అక్కడ ఆఫీసుకు కావలసిన బిల్డింగ్సు కట్టే పక్షంలో ఎన్నో లక్షల రూపాయల పట్టాదార్లసొమ్ము, అనవసరంగా వ్యయపరచవలసి వస్తుంది. అందులో కొంత మొత్తం, బందను డివిజనల్ కార్యాలయము అనుమతి యివ్వక పోవటాన్ని యీ సమావేశం నిరసిస్తూ వెంటనే రెండవతరగతి కార్యాలయం ఏర్పాటుచేయవలసిందిగా ప్రభుత్వము వారిని కోరుతుంది. రెండవ దశవల్ల ప్రయోజనము పోయి నెల్లూరు జిల్లా మెట్టు తాలూకాలకు వీటి సౌకర్యము కలుగచేయాలనీ తీర్మానించారు. ఇందుకై కనిగిరి తాలూకాలో వచ్చే నెలాఖరులో తాలూకా నాగార్జున సాగర్ ప్రాజెక్టు, యితర ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి పథకాలకై ఒక మహాసభను జరపాలని నిర్ణయించ

విజయవాడ పట్టణ ఆయుర్వేద వైద్యుల మహాసభ

విజయవాడ, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద సమాచార కేంద్రం ఆధ్వర్యాన విజయవాడ పట్టణ ఆయుర్వేద వైద్యుల మహాసభ శ్రీ అవనిగడ్డ నాగభూషణం అధ్యక్షతన నిన్న సాయంత్రం 4.00 గంటలకు నాగార్జునసదన్‌లో జరిగినది. శ్రీ పల్లెల శోభనాచల చక్రవర్తి సభను ప్రారంభించిరి.

శ్రీ దూబగుంట రాధాకృష్ణమూర్తి కొద్ది నెలలుగా తాను సమర్పిస్తున్న ఆయుర్వేద సమాచార కేంద్రమును, ఆశయములను, ఎదుర్కొనుచున్న విషయములను వివరించారు.

సమాచార కేంద్రం తరపున ఒక లిఖిత రూపు ఆయుర్వేద గ్రంథాలయమును నడుపుటకు ఈ సభ తీర్మానించింది.

ఆయుర్వేద వైద్యులు ఆయుర్వేద తేజర ఔషధములు ఎంతవరకు ఉపయోగించుచున్నదీ, అవి ఉపయోగించ సమరం లేకుండా వైద్యులు కొనసాగించుటకుగల అవకాశములు, లేని దానిని కొంత వరకు వరకు నిరపాయకరమైన అల్లోపతి ఔషధములను ఆయుర్వేద వైద్యులు ఉపయోగించుటకు పద్ధతి అవకాశములను పరిశీలించుటకుగాను రాష్ట్ర వ్యాప్తముగా ఆయుర్వేద వైద్యుల నుండి సమాచార సేకరణకు ఒక నమూనా పారం తయారు చేయుటకు యీ క్రింది వారితో ఒక ఉప సంఘాన్ని నియమించారు.

శ్రీ యుతులు (1) తుమ్మలపల్లి రామకృష్ణయ్య, (2) పల్లెల శోభనాచల చక్రవర్తి, (3) కె. వి. యస్. అవధానులు, (4) దాశ్యం రామానుజరావు, (5) మువిన్న శ్రీరాములు, (6) కోడే అప్పారావు, (7) అవనిగడ్డ నాగభూషణం, (8) దూబగుంట రాధాకృష్ణమూర్తి.

శ్రీ జె. బలరామరాజుగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

కేరళలో లోయర్ గ్రేడ్ ఉద్యోగుల బైఠాయింపు ప్రదర్శన

తిరువనంతపురం, జూన్ 19

తమ న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తూ 400 మంది కేరళ ప్రభుత్వ లోయర్ గ్రేడ్ ఉద్యోగులు తిరువనంతపురం రాజభవనానికి 400 మీటర్ల దూరంలో మెయిన్ రోడ్డుమీద 7 గంటల సేపు బైఠాయింపు ప్రదర్శన జరిపారు.

రాజభవనం చుట్టూ 400 మీటర్లదూరంలో యెలాంటిఖిహరంగసభలూ, ప్రదర్శనలుజరుపరాదని తిరువనంతపురం జిల్లా కలెక్టరు నిషేధాజ్ఞలు విధించారు.

లోయర్‌గ్రేడ్ ఉద్యోగులు మొత్తం 30 వేల మంది వున్నారు. 70-2-90 రూపాయల వేతనాలు యివ్వమని ఐదురూపాయలు డి.ఏ. పెంచాలని ఐదు సంవత్సరాలు సర్వీసుగల వారికి వెయిటేజి యివ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

మాచర్ల కార్మికసమ్మె

(1 వ పేజీ తరువాయి)

శాసనసభ్యులు, మరి కొంతమంది కాంగ్రెసు నాయకులు ముఖ్యమంత్రి, కార్మిక మంత్రులతో చర్చించడానికి నేడు హైదరాబాదు వెళ్ళారు.

కాంగ్రెసు పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు ఈ సమ్మెను సంపూర్ణంగా బలపరుస్తున్నాయి.

రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలు ఈ సమ్మెకు విరాళాలు యివ్వవలసిందిగా ఐక్య కార్యాచరణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

కామ్రేడ్ సోహన్‌సింగ్ జోష్ పరామర్శ

ఓటుగనిళ్ళు, పనిచేయని కమ్యూనిస్టు పార్టీ బహిరంగసభలో ప్రసంగించి తిరిగి హైదరాబాదు వెళుతున్న కామ్రేడ్ సోహన్ సింగ్ జోష్ నేడిక్కడ 4 గంటలపాటు అగి సమ్మె జేస్తున్న కార్మికులను పరామర్శించారు.

సామ్రాజ్యవాద కుట్రలకు కాంగ్రెసు ప్రభుత్వం చేయూత

ఢిల్లీ పాలకుల లొంగుబాటును ప్రజాతంత్రశక్తులు ఐక్యంగా ప్రతిఘటించాలని కడప సభలో శ్రీ భూపేష్ ఉద్బోధ

కడప, జూన్ 18

"రూపాయి విలువ తగ్గింపుద్వారా మన దేశంపై సామ్రాజ్యవాదులు జరిపిన ఆర్థిక దురాక్రమణనూ, అవమానకరంగానూ, సిగ్గుచేటుగానూ అందుకు కాంగ్రెస్ ప్రభుత్వంప్రదర్శించిన లొంగుబాటునూ అభ్యుదయకర ప్రజాతంత్రశక్తు లన్నీ సమైక్యంగా ఎదురునిల్చి పోరాడాలి" అని రాజ్యసభ సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త నిన్న కడపలో జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో ప్రజలను ఉద్బోధించారు.

సభకు హాజరైన ఐదువేలమంది ప్రజలు ఆవేశం మేళవించి, మధ్య మధ్య వాన విసురులుపడుతున్నా, శ్రీ గుప్తా ప్రసంగాన్ని తుదికంటా అత్యాసక్తగా ఆలకించారు.

ప్రభుత్వం అభివృద్ధి నిరోధక విధానాల ఫలితంగా దేశం అడ్డుదైపోతూవుంది. స్వతంత్రం వచ్చిన దరిమిలా ఎన్నడూ కనీ వినీ ఎరుగనంతటి విపత్సంధి మన దేశానికి యీనాడు దాపురించింది అని ఆయన అన్నారు.

రూపాయి విలువ తగ్గింపుపల్ల కలుగనున్న అత్యంత ప్రమాదకరమైన దుష్ఫలితాలను ఆయన వివరించారు. సామ్రాజ్యవాద శక్తుల ఆదేశాలకు తలవంచి, దివాళా ఎత్తిన, అసమర్థమైన ఇందిరాగాంధీ ప్రభుత్వం యీ పని చేసింది అని ఆయన అన్నారు.

